
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 28, ఫిబ్రవరి 2025 16 పేజీలు


## విద్యుత్తేతర పరిశ్రమల మనగడకు సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి




16లో.. సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం

## బ్యాలెట్ బాక్స్‌ల్లో
# భవితవ్యం





**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించిన పోలింగ్ ప్రశాంతంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముగిసింది. గురువారం ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లు 1,60,260 మంది ఉండగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 8,135 మంది ఉన్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీగా నిర్వహించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.. కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ చేశామన్నారు.. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంకి 15 జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్స్‌లు ఎన్నికల అధికారులు తరలిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ మార్చి 3వ తేదీన నిర్వహించనున్నారు. అందుకోసం అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూంలకు తరలించి గట్టి బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

2లో..



**ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జగిత్యాల 92.43,పెద్దపల్లి 94.42,రాజన్న సిరిసిల్ల 94.63,కరీంనగర్ 89.92 శాతం పోలింగ్ నమోదు**

**మార్చి 3న ఎమ్మెల్సీ ఫలితాలు**

## వెళ్లొస్తాం రాజన్న...
# సల్లంగా చూడు





2లో..

**ముగిసిన మహా శివరాత్రి వేడుకలు**

**ఇంటి ముఖం పట్టిన భక్తులు**

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో మూడు రోజుల పాటు జరిగిన మహాశివరాత్రి జాతర వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకొని శివరాత్రి ఉపవాసాలు, జాగరణ చేశారు. స్వామివారి సన్నిధిలో మూడు రోజుల పాటు గడిపి భక్తిశ్రద్ధలను చాటారు. మంగళవారం ప్రారంభమైన వేడుకలు గురువారంతో ముగిశాయి.



2లో..

## తినేది సర్కారు సొమ్ము..
# పాడేది ప్రైవేట్ ఆసుపత్రుల పాట

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**
ఆర్థిక ఇబ్బందులతో.. రాష్ట్ర సర్కారు అష్టకష్టాలు పడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల పేద, మధ్యతరగతి కుటుంబాలకు కార్పోరేట్ వైద్యం అందించాలన్న సంకల్పంతో శతకోటి ప్రణాళికలు రూపొందిస్తున్నప్పటికి, (కొంత మంది సర్కారు వైద్యులు, సిబ్బంది, ఔట్ సోర్సింగ్ సిబ్బంది డబ్బు వక్రమార్గంలో సంపాదించాలన్న దురాశతో, ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్, శానిటేషన్ సిబ్బంది, మరికొంద మంది ఇతర సిబ్బందితో కుమ్మక్కై సంవత్సరాల తరబడి సర్కారు దవాఖానకు వచ్చిన రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తూ (పంపుతూ), దిక్కులేని పేద రోగులనుఇక్కట్లకు గురిచేయడంతో, కడుపు మండిన రోగులు పలువురు సామాజిక కార్యకర్తలకు సమాచారం అందించడంతో, ఆదారాలతో యుక్తంగా కొద్ది రోజుల క్రితం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది.

**15మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది సస్పెండ్..**

**పెద్ద తలలను కాపాడేది ఎవరు..?**

**సర్కారు దవాఖానలపై సన్నగిల్లుతున్న ప్రజల నమ్మకం..**

# బ్యాలెట్ బాక్స్‌ల్లో భవితవ్యం

మొదటి పేజి తరువాయి..

**పోలింగ్ సరళి:**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,జగిత్యాల లో పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఉదయం 10 గంటల వరకు పోలింగ్ మందకొడిగా సాగింది.అనంతరం పోలింగ్ శాతం గంట గంటకు పెరుగుతూ వచ్చింది..

**జిల్లాల వారీగా పోలింగ్ సరళి .....**

మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి నమోదైన పోలింగ్ శాతం వివరాలు ఇలా ఉన్నాయి... మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ జగిత్యాల 24.24 శాతం,పెద్దపల్లి 20.10,కరీంనగర్ 18.88,రాజన్న సిరిసిల్ల 17.17 శాతం నమోదైంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జగిత్యాల 39.12,పెద్దపల్లి 47.25,కరీంనగర్ 34.98,రాజన్న సిరిసిల్ల 40.53 శాతం పోలింగ్ నమోదైంది.

**మధ్యాహ్నం 2 గంటల వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్**

జగిత్యాల 41.39 శాతం,పెద్దపల్లి 37.80,కరీంనగర్ 34.61,రాజన్న సిరిసిల్ల 35.32 శాతం నమోదైంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జగిత్యాల 63.65,పెద్దపల్లి 77.95,కరీంనగర్ 58.35,రాజన్న సిరిసిల్ల 71.16 శాతం పోలింగ్ నమోదైంది.

**పోలింగ్ పూర్తి అయిన తర్వాత పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్**

జగిత్యాల 70.47 శాతం,పెద్దపల్లి 68.50,కరీంనగర్ 64.64,రాజన్న సిరిసిల్ల 68.73 శాతం నమోదైంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జగిత్యాల 92.43,పెద్దపల్లి 94.42,రాజన్న సిరిసిల్ల 94.63,కరీంనగర్ 89.92 శాతం పోలింగ్ నమోదైంది.

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎవరికి సొంతం:**

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి త్రిముఖ పోటీ నెలకొంది..అందులో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్య గట్టి పోటీ నెలకొనే అవకాశం లేకపోలేదు..కానీ మొదటి ప్రాధాన్యత ఓటే కీలకంగా మరి ఫలితాలు వెలువడినట్లయితే కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలిచే అవకాశం ఉంది.రెండవ ప్రాధాన్యత ఓట్లు లెక్కించాల్సి వస్తే కాంగ్రెస్,బిజెపి అభ్యర్థులపై ప్రసన్న హరికృష్ణ విజయం సాధిస్తాడు అనే వాదనలు వినిపిస్తున్నాయి... ఏది ఏమైనప్పటికి అధికార పార్టీకి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు...

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గెలుపెవరిది:**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థననికి రెండు పార్టీలు కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు అభ్యర్థులను బరిలో నిలపలేదు. దీంతో ఈ విషయం బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థికి పాజిటివ్ మారిందనే చెప్పాలి.బిజెపి అభ్యర్థి విజయం సాధిస్తారనే ధీమా బిజెపి పార్టీలో కూడా స్పష్టంగా కనిపిస్తుంది... పోటీచేసిన ఎమ్మెల్సీ అభ్యర్థులు విజయం పట్ల ఎవరికి వారు ధీమాను వ్యక్తం చేస్తున్నారు.. పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థుల భవితవ్యం తెలియాలంటే మార్చి 3వ తేదీన బ్యాలెట్ బాక్స్ లు తెరిచి,ఫలితాలు వెల్లడి అయ్యేవరకు వేచి చూడాలి.






# వెళ్లొస్తాం రాజన్న... సల్లంగా చూడు



మొదటి పేజి తరువాయి..



దీంతో భక్తులు గురువారం ఇంటికి తిరుగు ముఖం పట్టారు. వెళ్లొస్తాం... రాజన్న సల్లం చూడు అనుకుంటూ నెత్తి మీద ముల్లెలతో బస్టాండ్‌కు చేరుకొని తిరుగుతు ప్రయాణమయ్యారు. గత కొద్ది రోజుల నుంచి ఆలయ ఈవో వినోద్ రెడ్డి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆర్డీఓ రాజేశ్వర్ రావు, ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐ వీర ప్రసాద్‌లు శివరాత్రి జాతర సమీక్ష సమావేశాల్లో తీసుకున్న పకడ్బందీ ఏర్పాట్లలో సఫలీకృతమయ్యారు. జిల్లా యంత్రాంగం ఇక్కడ జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల్లో ఎక్కడ పారిశుద్ధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బందిని అలర్ట్ చేస్తూ పటిష్ట చర్యలు తీసుకున్నారు. మూడు లక్షల పైచిలుకు భక్తులు స్వామివారి సేవలో తరించారు.ఆర్టీసీ బస్సులను వేములవాడ నుంచి ఇతర జిల్లాలకు, వేములవాడ బస్టాండ్ నుంచి ఆలయం వరకు సకాలంలో బస్సులను అందుబాటులో ఉండడంతో భక్తులకు ఎక్కడ ఇక్కట్లు కలగలేదు. అదనంగా బస్టాండ్‌లు ఏర్పాటు చేసి మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందించారు. ప్రభుత్వ వైద్య సిబ్బంది ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. జిల్లా వైద్యాధికారి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జాతర జరుగుతున్న సమయంలో నిరంతర విద్యుత్‌ను అందించి, ఎక్కడ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా సెస్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ప్రశాంతమైన వాతావరణంలో జాతర దిగ్విజయంగా పూర్తి కావడంతో అన్ని శాఖల అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.

## తినేది సర్కారు సొమ్ము..

# పాడేది ప్రైవేట్ ఆసుపత్రుల పాట

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధేశాలతో జిల్లా డియంఅండ్‌హెచ్‌వో వెంకటరమణ ఆసుపత్రి సూపరిండెంట్ రాజేందర్ రెడ్డి వారం రోజుల పాటు జరిపిన విచారణ, నివేదిక కలెక్టర్‌కు అందజేయడంతో బుధవారం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ సిబ్బందిగా పనిచేస్తున్న ఏడుగురు సెక్యూరిట్ గార్డ్స్, ఎనిమిది మంది సానిటేషన్ సిబ్బందిని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ వారిని సస్పెండ్ చేస్తే ఉత్తర్వులు జారీ చేసారు. ఇంత వరకు బాగానే ఉంది. సంవత్సరాల తరబడి హుజురాబాద్ ఆసుపత్రిలోని అధికారులు, కిందిస్థాయి సిబ్బంది హుజురాబాద్, జమ్మికుంట, హన్మకొండ, కరీంనగర్ పట్టణాలలోని ప్రైవేట్ ఆసుపత్రులలో ఒప్పందాలు కుదుర్చుకుని, కమీషన్ల కక్కుర్తితో ప్రైవేట్ ఆసుపత్రులు పెట్టిన పెట్టుబడులతో మూడు ప్రైవేట్ అంబులెన్స్‌లు ఏర్పాటు చేసుకుని, హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో వాటిని అడ్డాగా పెట్టుకుని, దందా నడుపుతున్న ఆ పెద్ద తలకాయలను విచారణలో తప్పించి, తుమ్మితే ఊడిపోయి ఔట్ సోర్సింగ్ సిబ్బందిని సస్పెండ్ చేయడమేమిటని, తప్పిదాలు చేసి, లక్షలాది రూపాయలు సంపాదించుకున్న పెద్ద తలకాయల మాటమేమిటని..? వారిని కాపాడుతున్న రాజకీయ నేతలు ఎవరని.. ? హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్కారు ఆసుపత్రికి అనేక సమస్యలతో వస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబాల రోగులు అన్ని వర్గాల గర్భిణీ స్త్రీలను వారిలో లేనిపోని అనారోగ్య అపోహాలు సృష్టించి, ఔట్ సోర్సింగ్ సిబ్బందితో, అందులో ఉన్న అధికారులు కూడబలుకుకొని ఇంత కాలంగా నిత్యం ప్రైవేట్ ఆసుపత్రులకు ఆ రోగులను తరలిస్తున్న ఆ సూత్రదారులు ఎవరు...? దాని వెనుక పాత్రదారులెవరు..? వారిపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిత్యం జమ్మికుంటకు, హుజురాబాద్‌కు, హన్మకొండ, కరీంనగర్ ప్రాంతాలకు చక్కర్లు కొడుతున్న అంబులెన్స్‌లు ఎవరివి..? దాని వెనుక ఉన్న అధికారులు ఎవరు..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మహిళలు గర్భం దరించిన నాటి నుండి 9నెలలు వచ్చేదాక సర్కారు దవాఖానకు రావాలని గ్రామాలలో ఆశ కార్యకర్తలు, ఎఏఎన్ఎంలు వారికి సూచిస్తున్నారు. తీర సర్కారు దవాఖానకు వచ్చిన తర్వాత వైద్యులు వారికి ఉన్న సొంత ఆసుపత్రులు, వారు పార్టనర్‌షిప్‌లో ఉన్న ఆసుపత్రులకు తరలించి, నార్మల్ డెలివరీ కావల్సిన మహిళలను తప్పుడు సమాచారం ఇచ్చి, ప్రైవేట్ ఆసుపత్రులలో సీజేరియన్ ఆసుపత్రులు చేయిస్తున్న వారిపై రాష్ట్ర వైద్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమగ్ర న్యాయ విచారణ జరిపించి, అసలు పెద్ద తలలపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ 104, 108 వాహానాలు అందుబాటులో ఉండకుండా, సర్కారు దవాఖాన ముందు గతంలో ఎన్నడు లేని విధంగా ప్రైవేట్ ఆసుపత్రులను అడ్డపై ఉంచుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

హుజురాబాద్ సర్కారు దవాఖానపై కనీసం సంవత్సరాలంగా జరిగిన సంఘటనలపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా జిల్లా ఉన్నతాధికారుల విచారణ, నాయకుల మాటలకు తలొగ్గి, పెద్ద తలలను కాపాడడంపై నియోజకవర్గంలో సర్వత్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం సర్కారు దవాఖానల్లో గరిబోళ్లకోసం ఖర్చు పెడుతున్న ప్రతి రూపాయిని గరిబ్ రోగుల ప్రాణాలు కాపాడే విధంగా ఆసుపత్రుల పనితీరు కొనసాగాలని హుజురాబాద్ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

జిల్లాలో మొత్తం 71.51 శాతం పోలింగ్
జిల్లాలో పట్టభద్రుల 70.46 శాతం పోలింగ్
ఉపాధ్యాయుల 92.43 శాతం
పోలింగ్ జిల్లాలో 71 పోలింగ్ కేంద్రాలు
పట్టభద్రుల 51 పోలింగ్ కేంద్రాలు
ఉపాధ్యాయుల 20 పోలింగ్ కేంద్రాలు
71 పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ఏర్పాటు
పోలింగ్ కేంద్రాల ముందర రూమ్ నెంబర్లు
ఓటర్ లిస్ట్ సంఖ్య ఏర్పాటు చేయని వైనం
పోలింగ్ బూత్ కొరకు తిక మక పడ్డ ఓటర్లు







**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలు కాగా నూతనంగా ఏర్పడ్డ జిల్లాలతో కలుపుకొని 15 ఉన్నాయి. కాగా ఉమ్మడి జిల్లాలో పట్ట బద్రులు 35159 ఓటర్లు ఉండగా ఉపాధ్యాయులు 27,088 మంది ఓటర్లు ఉన్నారు. కాగా జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఉండగా 20 మండలాలు ఉన్నాయి. కాగా జిల్లాలో పట్టబద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 71 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో పట్టభద్రుల సంబంధించినవి 51 కాగా ఉపాధ్యాయుల సంబంధించినవి పోలింగ్ కేంద్రాలు 20 ఏర్పాటు చేశారు. జగిత్యాల జిల్లాలో పట్టభద్రుల ఓటర్లు 35,281 ఉండగా అందులో పురుషులు 21667 ఉండగా మహిళలు 13614 మంది ఉన్నారు. అలాగే ఉపాధ్యాయులు జిల్లాలో 1769 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1232 కాగా స్త్రీలు 537 మంది ఓటర్లు ఉన్నారు. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించగా ఉదయం వేళలో బూతుల వద్ద ఓటర్లు బారులు తీరారు, మధ్యాహ్నం కొద్దిగా మందకొడిగా ఉండగా సాయంత్రం 3 నుండి ఓటర్లు పోలింగ్ బూతులకు అధిక మొత్తంలో వచ్చారు . అధికారులు నాలుగు గంటల తర్వాత మెయిన్ గేటు వేయగా లోనికి వచ్చిన ఓటర్లు కొన్ని ప్రాంతాలలో ఆరు గంటల వరకు ఓటు వేయగా కొన్ని ప్రాంతాలలో సాయంత్రం 7 గంటల వరకు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా పోలింగ్ ఉదయం ఎనిమిది గంటలకు మొదలు కాగా పట్టభద్రులు ఉపాధ్యాయులకు సంబంధించి 10 గంటల వరకు జిల్లాలో 6.56 కాగా, 12 గంటల వరకు 21 శాతం పోలింగ్ నమోదయింది, అలాగే రెండు గంటల వరకు 42.46 పోలింగ్ నమోదు కాగా నాలుగు గంటల తర్వాత మొత్తం 71.51 పోలింగ్ నమోదయింది. అందులో పట్ట బద్రులు 70.46 పోలింగ్ నమోదు కాగా ఉపాధ్యాయులు 92.43 పోలింగ్ నమోదయింది.. ప్రముఖులు ఓటు హక్కును వినియోగించు కున్నారు.. జగిత్యాల పురాణ పేటలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఓటు హక్కు వినియోగించుకోగా మాజీ జెడ్పి చైర్మన్ దావసంతా సురేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు జ్యోతి లక్ష్మణ్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, బిజెపి నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి మెట్పల్లిలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కలెక్టర్ సత్య ప్రసాద్ దంపతులు తమ తమ ఓటు హక్కులు వినియోగించుకున్నారు. జిల్లాలో 71 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడంతో ఏ సెంటర్లో పోలింగ్ ఎలా జరుగుతుందనేది మొత్తం రికార్డు కావడంతో పాటు పరిశీలించారు తికమక పడ్డ ఓటర్లు.. పోలింగ్ కేంద్రాల ముందర మెయిన్ గేటు వద్ద పోలింగ్ బూత్ నెంబరు తోపాటు ఆ బూతులో ఎన్ని ఓట్లు ఉన్నాయి ఎక్కడ నుండి ఎక్కడి వరకు ఓట్లు ఉన్నాయిఅనే సంఖ్య ఏర్పాటు చేయకపోవడంతో పోలింగ్ బూతుల వద్దకు వచ్చిన ఓటర్లు మా రూమ్ ఎక్కడ అంటూ తికమొక పడి ఆ రూముకు ఈ రూముకు తిరిగినారు. సారంగాపూర్ మండల కేంద్రంలో పోలింగ్ బూతులు చీకటిగా ఉండడంతో ఓటర్లు ఇబ్బంది పడగా ఇట్టి విషయం అధికారులకు తెలుపడంతో 11 గంటల తర్వాత కిటికీ తీయగా ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం




చేరుకున్న బ్యాలెట్ బాక్సు లు.. ఎన్నికల ప్రశాంతంగా మునిగడంతో పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న బ్యాలెట్ బాక్సు లు గట్టి బందోబస్తుతో జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. అనంతరం ఈ బ్యాలెట్ బాక్సను కరీంనగర్ కు తరలించనున్నారు. పటిష్టమైన పోలీసు బందోబస్తు. జిల్లాలో పోలీసు బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో 233 మంది పోలీసుల తో బందోబస్తు ఏర్పాటు చేశారు అందులో ఇద్దరు డిఎస్పీలు ఆరుగురు సిఐలు 19 మంది ఎస్ఐలు 203 మంది పి సీలు 18 మంది డిసిపిలు 46 మంది హోంగార్డులు బందోబస్తు ఏర్పాటు చేయగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయల సంఘటనలు జరగకపోవడంతో పాటు ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి.

## శ్రీ పొలాస్త్రీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


### జడ్పీ చైర్పర్సన్ దావసంత సురేష్



**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త** జగిత్యాల మండలం రూరల్ పోలాస గ్రామంలోని శ్రీ పొలాస్త్రీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ వారి వెంట రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ఆనందరావు నాయకులు కమలాకర్ రావు ప్రవీణ్ గౌడ్ సాయి లక్ష్మి సులోచన తదితరులు ఉన్నారు

## మది మది లో ఓంకార ద్వానం

### దుబ్బ రాజన్న క్షేత్రం లో భక్తి పారవైశ్యం



**సారంగాపూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో ముక్కంటి దర్శనానికి భక్తులు కదిలిరాగా దుబ్బరాజన్న క్షేత్రం పులకరించింది. దుబ్బరాజన్న క్షేత్రం ఓం నమశివాయ నామ స్మరణతో మారు మ్రోగింది. దుబ్బరాజన్న క్షేత్రం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మహాశివరాత్రి జాగరణ చేసిన భక్తుల మదిలో ఓం నమఃశివాయ అంటూ గురువారం ఉదయం స్వామి వారిని దర్శించుకొని కోడె మొక్కులు గజస్తులం, బంగారం మొక్కులు, గండదీపం, కోనేరు స్నానాలు, తదితర పూజలతో దుబ్బరాజన్న క్షేత్రం భక్తుల సందడిగా మారిపోయింది. రాజన్నకు అన్న పూజ.....: దుబ్బరాజన్న ఆలయంలో స్వామివారికి అన్నపూకార్యక్రమాన్ని మధ్యాహ్నం గురువారం నిర్వహించారు. స్వామివారిని అందంగా పూలమాలలతో నైవేద్యం, అన్నంతో అలంకరించారు. భక్తులు అన్నపూజలో ఉన్న రాజన్నని దర్శించుకొని ముగ్ధులైనారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి వడ్లురి అనూష , ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య, తహాశీల్దార్ జమీర్ , మాజీ ఎంపిపి కోల జమునశ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు రాజన్న, ఆకుల జమునరాజిరెడ్డి, శేఖర్ నాయకులు రాంచంద్రారెడ్డి, శంకర్ వాసం శ్రీనివాస్ ,ఆలయ అర్చకులు చంద్రశేఖరశర్మ, గోవర్ధన శర్మ, శ్రీహరి శర్మ, సత్యనారాయణ, సాగర్, మధు అర్చకులు పాల్గొన్నారు

## సారంగాపూర్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటింగ్ 79.36 శాతం, టీచర్ ఓటింగ్ 100 శాతం

సారంగాపూర్ ప్రభాతవార్త :

మండల కేంద్రంలో గురువారం జరిగిన పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మండలంలో 528 మంది ఓట్లకు గాను 419 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 11 మంది టీచర్స్ గాను 11 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. టీచర్లు వంద శాతం, పట్టభద్రులు 79.36 శాతం పోలింగ్ జరిగింది.

## ఘనంగా శివపార్వతుల ఊరేగింపు.. ఊరేగింపులో అలరించిన వీరభద్ర ఖడ్గం...

ప్రభాతవార్త బీర్పూర్.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా గురువారం రోజు హోమ కార్యక్రమం మరియు శివపార్వతుల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శివపార్వతుల ఊరేగింపు కార్యక్రమం చూడముచ్చటగా కనుల పండుగగా జరుగగా అర్చకులు గ్రామ కూడలిలో నిర్వహించిన వీరభద్ర ఖడ్గం దృశ్యం చూడ ముచ్చటగా కనుల విందుగాగా భక్తులను అలరించింది. అర్చకులు చూడ ముచ్చటైన నాట్యాలతో ఊరి పొలిమేరలోని భూతప్రేతాలను పారద్రోలడానికి చేసే నాట్యం శరభ అంటూ దశరభ అంటూ దశరభ అంటే అరిచే చప్పులతో వాయిద్యాలతో శివపార్వతుల ఊరేగింపులో చూపరులను భక్తులను ఆకట్టుకున్నారు. శివపార్వతుల ఊరేగింపులో గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద మంగళహారతులతో స్వామివారికి ఘనస్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొల్లూరి ప్రభాకర్, గ్రామ మాజీ సర్పంచ్ గుడిసె శ్రీమతి జితేందర్, మాజీ ఎంపీటీసీ ఆడెపు మల్లీశ్వరి తిరుపతి, గడిపల్లి గంగాధర్, మ్యాడ సుధాకర్, ఆడెపు మల్లేష్, అర్షకోట బంటి, మరియు గ్రామ ప్రజలు యువకులు భక్తులు స్వామివారి ఊరేగింపులో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ దంపతులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ నం. 188 లో గురువారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం

మేడిపల్లి, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మేడిపల్లి మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి, ఓటరు సరళని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్ధులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించాలన్నారు. నేటి పోలింగ్ సరళి చూస్తుంటే పట్టభద్రులందరూ నరేందర్ రెడ్డి కి ఆశీర్వాదాలు ఇస్తున్నట్టుగా ఉందని, ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ఎందుకు వేయాలో వివరంగా చెప్పారన్నారు. గత 14 నెలలుగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నామని, ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకునే జీతాలు ఇవ్వడం, 60 వేల పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందన్నారు. నూతన విద్యా విధానంలో మార్పులు తెస్తూ రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతు వర్గంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయంతో ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. గత బీజేపీ, బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, మొదటి నుండి బిఆర్ఎస్, బీజేపీ అన్ని విషయాలలో మద్దతుగా ఉందన్నారు. ఇప్పుడు కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తమ అభ్యర్థిని పోటీలో పెట్టకుండా బీజేపీ కి మద్దతు ఇస్తుందని, అభివృద్ధితో కాంగ్రెస్ పార్టీ వస్తుంటే బీజేపీ మతం పేరుతో వస్తుందని విమర్శించారు. నాకు తోడుగా నరేందర్ రెడ్డి ఉంటే మన ప్రాంతం మరింత ముందుకు పోతుందని, పట్టభద్రుల అందరు తమ అమూల్యమైన ఓటు నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కోరుట్ల వార్త

## ఎల్ఓసి చెక్ అందించిన ఎమ్మెల్యే

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణానికి చెందిన శనిగారపు శ్రీనివాస్ కు మంజూరైన రూ. ఒకలక్ష విలువగల ఎల్ ఓ సి చెక్కును బాధితుడికి గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందచేశారు. ఈ సందర్భంగా ఎల్ ఓ సి ఇప్పించిన ఎమ్మెల్యే కు బాధితుడు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ లు పీసు తిరుపతి రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

కోరుట్ల, ప్రభాతవార్త

అగ్రికల్చరల్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రభుత్వ మహిళ అగ్రికల్చర్ డిగ్రీ కళాశాలను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. కళాశాలలో మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, అధ్యాపకుల కొరత ఉందని ఎమ్మెల్యేకు తెలిపారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కళాశాలలో విద్యార్థినిలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, విద్యార్థినిలు, అధ్యాపకులతో మాట్లాడిన ఎమ్మెల్యే విద్యా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఆందోళన చెందవద్దని సూచించారు. ఎమ్మెల్యే వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలుపట్టభద్రుల ఎమ్మెల్సీ 71 , టీచర్స్ ఎమ్మెల్సీ 93 శాతం ఓటింగ్ నమోదు పటిష్టంగా పోలీసుల బందోబస్తు

కోరుట్ల, ప్రభాతవార్త

కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు కోరుట్ల పట్టణంలో ప్రశాంతంగా ముగిసాయి. కోరుట్ల పట్టణం తోపాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఓటర్లకు గాను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ కోసము పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాలుగు సెంటర్లు, టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కోసం ఒక కేంద్రాన్ని కేటాయించడం జరిగింది. ఈ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రులు 3806 ఓట్లు గాను 2656 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 71 ఓటింగ్ నమోదు అయ్యింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 332 మంది ఉండగా 303 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 93 ఓటింగ్ సరళి నమోదయింది. ఈ ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా ఉత్సాహంగా పట్టభద్రులు, టీచర్స్ బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోరుట్ల సీఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల అవతల కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారాలు చేపట్టారు. ఈ పోలింగ్ కేంద్రాలను కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు పరిశీలించారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో వ్యవసాయ కేంద్రం వద్ద రైతులు బారులు దీరారు. గురువారం ఉదయం నుండి యూరియా కేంద్రం ముందు చెప్పులు, ఇటుకలు, పాస్ బుకను లైన్లో పెట్టారు. ఒక్కో రైతుకు ఒక్క బ్యాగ్ మాత్రమే ఇస్తున్నారని, ఆ యూరియా తమకు సరిపోదని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి సరిపడా యూరియా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మహదేవ స్వామికి ప్రత్యేక పూజలు



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణంలోని పురాతన శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివ జాగరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మాజీ వార్డ్ కౌన్సిలర్ లక్ష్మణ్ సోగ్రాబి పసుల కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 90.9 ,పట్టభద్రుల ఎమ్మెల్సీ 68 పోలింగ్.



మెట్ పల్లి,ప్రభాతవార్త:

మెట్ పల్లి పట్టణం,మల్లాపూర్ మండల కేంద్రాల్లో ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. రెండు ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు గాను పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ పరిధిలో ఐదు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా.. పోలింగ్ కేంద్రం 146 లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో 210 ఓట్లు పోలవగా, పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలైన 232 లో 590, 233 లో 609, 234 లో 618, 235 లో 427 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టభద్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును



వినియోగించుకున్నారు. కేంద్రాల వద్ద బీజేపీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ జెడ్పీ చైర్పర్సన్ తుల ఉమలు మండల పరిషత్ కేంద్రంలోని పట్టభద్రుల ఓటును వినియోగించుకున్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పలు జాతర మహోత్సవాల్లో ప్రభుత్వ విప్

మేడిపల్లి, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మేడిపల్లి మండలం తొంబరావుపేట గ్రామంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం, పోరుమాళ్ల గ్రామంలో ఓం కారేశ్వర స్వామి, శివాలయంలో జాతర, మేడిపల్లి మండల కేంద్రంలో ఓం కారేశ్వర స్వామి కళ్యాణంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.. స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**మౌలిక వసతులు కల్పించాలి**
**నాణ్యతతో పనులు పూర్తి చేయాలి**
**అధికారుల ఆదేశించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** 10 రోజుల్లో లబ్ధిదారులకు మంజూరైన డబల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక సదుపాయాలు డ్రైనేజీ లు,ట్రాన్స్ ఫార్మర్ లు,సెప్టిక్ ట్యాంక్,నీళ్ళ వసతి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారు లను ఆదేశించారుడబల్ బెడ్ రూం కాలనీలో వెలసిన శివుణ్ణి గురువారం దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల లో వెలసిన శివుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అనంతరం జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నుకపల్లి డబల్ బెడ్ రూం ఇం డ్లమౌలిక సదుపాయాలు డ్రైనేజీ లు,ట్రాన్స్ ఫార్మర్ లు,సెప్టిక్ ట్యాంక్,నీళ్ళ సదుపాయం వివిధ అభివృద్ధి పనులను పట్టణ నాయకులతో కలిసి పరిశీలించి,పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అతిత్వరలోనే డబల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పన....ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్లు మంజూరు చేయగా డబల్ బెడ్ రూం ఇండ్ల పనులను,డ్రైనేజీ లు,ట్రాన్స్ ఫార్మర్ లు,సెప్టిక్ ట్యాంక్,వివిధ అభివృద్ధి పనులను అధికారులు,ప్రజా ప్రతి నిదులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఈఈ లు రహమాన్,శేఖర్ రెడ్డి,డి ఈ లు రాజేశ్వర్,మిలింద్,జలంధర్, ఏ ఈ లు,కౌన్సిలర్ లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ 2008 కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇందిరమ్మ కాలని గా ఏర్పడి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గత ప్రభుత్వం మంజూరు చేసిన డబల్ బెడ్ రూం ఇండ్ల కు 2018 లో మే లో వెక్టర్ కంపెనీ 4000 ఇండ్ల కు టెండర్ వేసి ప్రాజెక్ట్ ను వదిలి వెళ్లి పోయారు...2020 వరకు ఈ ప్రాజెక్ట్ అభివృద్ధి ముందుకు కదల్లేదు..తనకు దగ్గరి వ్యక్తి కంపెనీ గౌరీ శంకర్ ఇన్ఫ్రా ను తీసుకురావడం జరిగింది..గత ప్రభుత్వం లో చేసిన అభివృద్ధి పనికి ఒక హెడ్ ఆఫ్ అకౌంట్ కూడా లేదు....డబల్ బెడ్ రూం ఇండ్ల కు నీళ్ళ సౌకర్యం కోసం 10 కోట్ల వరకు పనులు పూర్తి చేయటం జరిగింది...కానీ బిల్లులు రాని పరిస్తితి..గత ప్రభుత్వం లో 40 కోట్ల వరకు బిల్లులు రాక పెండింగ్ ఉన్న పరిస్తితి...కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి గారిని కలవగా డబల్ బెడ్ రూం ఇండ్ల అభివృద్ధికి నిదులు మంజూరు హామీ ఇచ్చారు...కలిసి పనిచేద్దాం అని ఆహ్వానించారు.. అధికారులు కూడా అహర్నిశలు చాలా కష్టపడ్డారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ,మంత్రి పొంగులేటి గారి చొరవతో 32 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగింది..వారికి ప్రజల పక్షాన ధన్యవాదాలు..పేద ప్రజల కోసమే,పట్టణ అభివృద్ధి కోసమే పార్టీ మారడం జరిగింది..పేద ప్రజలకు సేవా చేసే లక్ష్యం తో రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు....20 వేల మందికి గుడు కల్పించిన సంతృప్తి చాలు.నాపై తప్పుడు ఆరోపణలు ప్రజలు నమ్మరు.4500 ఇండ్ల లో ఇంకా 800 ఇండ్లు లబ్ధిదారులకు కేటా యించాల్సింది ఉంది అని అన్నారు.10 రోజుల్లో ప్రజలకు మంజూరు చేసిన ఇండ్లకు మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తాం.డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అభివృద్ధి నిమిత్తం జగిత్యాల మున్సిపల్ లో కలపడం జరిగింది.అభివృద్ధి నిమిత్తం కేంద్ర మంత్రి నీ సైతం కలవడం జరిగింది.అమృత్ కార్యక్రమం లో భాగంగా 38 కోట్లు పట్టణానికి మంజూరు అయ్యాయి అన్నారు.ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ నాయకులు అడువాల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, క్యాదాసు నాగయ్య, మాజీ కౌన్సిలర్లు డిష్ జగన్, కూసరి అనిల్, పంబాల రాంకుమార్,ఒద్ది రామ్మోహన్రావు, దాసరి ప్రవీణ్ ,అల్లెగంగసాగర్, కూతురు రాజేష్, జుంబర్తి రాజకుమార్, పిట్ట ధర్మరాజు, గుర్రం రాము, తిరుమలయ్య, హైదర్ పల్లి జావేద్, అహమ్మద్,పోతునుక మహేష్ ,అయిల్నేని కోటేశ్వరరావు ,ఫారుక్, రాము, సుంకే మహేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి పొదుపే రేపటి భవిష్యత్తుకు ఆర్థిక పునాది

**జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్**

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*

జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మీపూర్ లో లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో ఆర్థిక అక్షరాస్యత సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొదుపు అలవాటు చేసుకోవాలని అలాగే ఆదాయ వ్యయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు నేటి పొదుపే భవిష్యత్తులో ఎటువంటి అత్యవసర పరిస్థితి వచ్చినా తట్టుకుని నిలబడడానికి ఉపయోగ పడుతుందని పొదుపు ప్రాముఖ్యత గురించి వివరించారు అలాగే రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్ మెసేజులకు ఎవరూ స్పందించవద్దని ఎటువంటి లింకులు ఓపెన్ చేయవద్దని



సూచించారు అవగాహన సదస్సుకి హాజరైన మహిళలందరికీ జిల్లా లీడ్ బ్యాంక్ తరపున ఉచితంగా టిఫిన్ బాక్సులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ కోట మధుసూధన్ ఏపిఎం గంగాధర్ సిసిలు గంగారాం మరియా మండల సమాఖ్య అధ్యక్షురాలు సత్తవ్వ విఓఏలు రాజ్యలక్ష్మి భాగ్యలక్ష్మి మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## బీర్పూర్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్...

**పోలైన ఉపాధ్యాయుల ఓట్లు 96**
**పోలైన పట్టబధ్రుల ఓట్లు 73.45**

**ప్రభాతవార్త బీర్పూర్.** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో ని 202 బూత్ లో జరిగిన పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ఎటువంటి అవంతరాలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం పట్టభద్రులు 595 మంది ఉండగా 437 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు మొత్తంగా 73.45 పట్టబధ్రుల ఓట్లు పోలయినాయి. ఉపాధ్యాయుల వారిగా ఓట్లు మొత్తం 25 ఉండగా 24 మంది తమ ఓటు హక్కు వినియోగించుకొని 96 ఓట్లు నమోదయినాయి. ఉదయం నుండి పట్టబధ్రులు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బీర్పూర్ మండల ఎస్సై కుమార్ స్వామి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. మండల రెవెన్యూ ఆఫీసర్ ముంతాజ్బుద్దీన్, గిరిధర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.



# జగిత్యాల వార్త

## ఎమ్మెల్యే సంజయ్ ని కలిసిన నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ మైనార్టీ లబ్ధిదారులు

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసిన నూక పెల్లి డబల్ బెడ్ రూమ్ ముస్లిం మైనార్టీ లబ్ధిదారులు..నూక పల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ముస్లిం మైనార్టీ లబ్ధిదారులు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రార్థనలు చేసుకోవడానికి సరైన స్థలం కేటాయించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే స్థలం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.

## రాయికాల్ లో పోలింగ్ ప్రశాంతం

*రాయికల్ ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో గురువారం జరిగిన పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 2175 పట్ట భద్రుల ఓటర్లకు 1577 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 72.50శాతం పోలింగ్ నమోదు అయింది.66 మంది టీచర్స్ గాను 66 మంది ఓటు హక్కు వినియోగ్నిచి 100 శాతం పోలింగ్ నమోదు అయింది

## మూడు రోజులపాటు నిర్వహించే మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు ప్రారంభం

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*



జగిత్యాల మండలం రూరల్ గ్రామాలు ధర్మారం జాబితాపూర్ లోగల శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు మల్లికార్జున ఆలయ కమిటీ నిర్వాహకులు పాక రజిత మల్లేష్ ఆధ్వర్యంలో స్వామివారి ఊరేగింపు వాడవాడలో మహిళలు ఆట పాటలతో కోలాటాల మధ్య హట్ట హాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా మల్లేష్ రజిత మాట్లాడుతూ యాగండ్ల రాజమల్లు జ్ఞాపకార్థంగా ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదిరాన్ని పురస్కరించుకొని మూడు రోజుల మల్లికార్జున స్వామి మహా జాతరను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల జిల్లా కేంద్రంలో పురాణిపేట్ హై స్కూల్ లో పోలింగ్ స్టేషన్ నం. 189 లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నా జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ వెంట నాయకులు చేట్పల్లి సుధాకర్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, తదితరులు ఉన్నారు.



# సంవత్సరంలో 56వేల ఉద్యోగాలు అందజేశాం

ఇంకా ఎంతో చేయాల్సి ఉంది
పట్టబద్రులు నరేందర్ రెడ్డి కి మద్దతు పలికారు
ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 56వేల ఉద్యోగాలు ఇచ్చిందని అందుకే పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఓట్లు వేశారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు ..పట్టణం లోని పురాణిపేట ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా కనిపిస్తుందని నరేందర్ రెడ్డి గెలుపు ఖాయంగా కనిపిస్తుందని అన్నారు గత ప్రభుత్వం నిరుద్యోగులను రైతులను మహిళలను ఉద్యోగులను పట్టించుకోలేదని అంతేకాకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని పేర్కొన్నారు. బిజెపి బి ఆర్ ఎస్ ఒకటి అని ఓటర్లు అనుకున్నారని అందుకే కాంగ్రెస్ అభ్యర్థికి పట్టభద్రులు పూర్తి మద్దతు తెలిపారని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ పరంగా సంవత్సర కాలంలో ఉద్యోగ కల్పనలో, ఉద్యోగుల బదిలీలాంటి అనేక సమస్యలను పరిష్కరించిందని అభ్యర్థి అల్ఫర్స్ అధినేత నరేందర్ రెడ్డి విద్యావేత్త, ఉద్యోగానికి కావలసిన అర్హతను కల్పించడంలో దశాబ్ద కాలంగా ఆయనకి అర్హత ఉందని పట్టభద్రుడు తమ వైపే ఉన్నారని తెలిపారు.గత ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార బీఆర్ ఎస్ ను ప్రతినిధిగా ప్రశించే గొంతుక ఉందని నన్ను మొదటి ప్రాధాన్యత గా గెలిపించారని ఎమ్మెల్యే ఎన్నికల్లో నిరాశ కారణంగా ఈ ఎన్నికల్లో ఆసక్తి చూపలేదని.గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను గెలిపినిచినట్లు ఇప్పుడు కూడా నరేందర్ రెడ్డి కి మద్దతుకి మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ సీనియర్ నాయకులు,తాజా మాజీ కౌన్సిలర్ బాలే లత శంకర్ పెద్ద కోడలు తేజస్విని (సాయిరాజ్ భార్య) మరణించగా వారి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ వెంట మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్,తాజా మాజీ కౌన్సిలర్ లు పంబాల రాం కుమార్,బోడ్ల జగదీష్,నాయకులు డిష్ జగన్,కొలగాని సత్యం,ప్రవీణ్ రావు,క్రాంతి, డాన్ శ్రీను, ఫారుక్,ఉదయ్,తదితరులు ఉన్నారు.

## శివ పార్వతిల కల్యాణం మహోత్సవం లో ప్రత్యేక పూజలు

నిర్వహించిన మాజీ ఎంపీటీసీ స్వప్న శ్రీనివాస్



**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త.** జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో ఈశ్వర్ల దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శివ పార్వతిల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ చిత్తరి స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ మహాశివరాత్రి పురస్కరించుకొని శివ భక్తులు మహిళలు ఉపవాసముండి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఏట నిర్వహించే పార్వతీ పరమేశ్వర కళ్యాణం అత్యద్భుతంగా జరిగాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు శివనామస్మరణతో భక్తులు మార్మోగించారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో మారిశెట్టి రాజు చిత్తరి సురేష్ కందుల శేఖర్ బండారి సంజీవ్ చిప్ప శివకుమార్ గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి గేదెల కాపరి మృతి

..ప్రభాతవార్త బీర్పూర్.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల రాజయ్య 60సం: విక లాంగుడు తండ్రి నర్సయ్య,గేదల కాపరిగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తన రోజువారి దినచర్యలో భాగంగా పశువుల మేపడానికి బుధవారం రోజున ప్రొద్దున 6 గంటల సమయంలో వెళ్లగా గురువారం ఉదయం వరకు ఇంటికి రాకపోవడంతో తన సోదరుడు చెంద్రయ్య ఆతని కొడుకు ఉదయ్ కలిసి నిన్నటి నుండి చుట్టుప్రక్కల అడవి ప్రాంతంలో గలించగా గురువారం మధ్యాహ్నం సమయంలో తుంగూర్ శివారు లోని అరగుండాల చెరువులో తన అన్న రాజయ్య చనిపోయి అతని శవం నీటిపై తెలియాడుతున్నట్టు గుర్తించినరు. ఉయ్యాల రాజన్న అవిటి వాడైనందున ఈతరాక చెరువు నీటిలో పడి ఊపిరాడక మృతి చెందినాడు అని తన తమ్ముడి యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ రవీందర్ తెలిపారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పోలింగ్

చండూరు,27ఫిబ్రవరి,ప్రభాతవార్త:




చండూరు మండల కేంద్రంలోగల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలవద్ద 177 పోలింగ్ బూత్‌లో నిర్వహించిన నల్లగొండ,వరంగల్,ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి.మొత్తం ఓటర్లు 68 మంది ఉండగా,అందులో 47మంది పురుషులు,20 మంది మహిళా ఉపాధ్యారాళ్లతో మొత్తం 67 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.దీంతో వందశాతం నమోదు అయినట్లు అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సిఐ ఎ.వెంకటయ్య, ఎస్ఐ ఎన్.వెంకన్నగౌడ్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ పోలింగ్‌లో అంగన్వాడీ టీచర్లు, రెవెన్యూ సిబ్బంది,పోలీసులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకుంటుంది

మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**సారంగాపూర్ ప్రభాత వార్త :** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ స్థానాన్ని తిరిగి కైవసం చేసు కుంటుంది అని మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు మండల కేంద్రం లో ఉమ్మడి కరీంనగర్ , మెదక్ , నిజామాబాద్ , కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ జరుగుతున్న తీరుని అక్కడి నాయకులని అడిగి తెల్సుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి నరేందర్ రెడ్డి గారి గెలుపు ఖాయంగా కనిపిస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమం లో నాయకులు రాంచంద్రా రెడ్డి, పూర్ణ చందర్ రెడ్డి బోడుగం తిరుపతి రెడ్డి, ప్రసాద్ గౌడ్ అసాది హరీష్, రాజన్న, బేర మహేష్, ఎరుకొండ రాజన్న, చేకూట శేఖర్,మానాల వెంకటరమణ, కొక్కు గంగన్న, నర్సింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## శివరామ క్షేత్ర ఆలయంలో అన్నదాన కార్యక్రమం

మునుగోడు,27ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని శ్రీ శివరామక్షేత్ర ఆలయం లో భక్తులకు కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల నాయకులు ముచ్చపోతుల శ్రీను గీతామ్మ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అన్ని దానాల్లో కెల్ల అన్నదానం అత్యంత పవిత్రమైనదని ,మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్నదా కార్యక్రమంలో ఏర్పాటు చేయడం గణనీయంగా మారిందని ప్రాచీన శివాలయ కమిటీ చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా శ్రీను గీతామ్మ దంపతులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు,పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు,మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,మాజీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి నర్సింహ,గరుడ యువజన సంఘం అధ్యక్షులు బడుగు శివ,ముచ్చపోతుల వైష్ణవ్ ప్రసాద్,చింతపల్లి శివ,మున్నూరు సాయి ,తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

మర్రిగూడ,27ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మర్రిగూడ మండల కేంద్రంలో కొనసాగుతున్న శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం పురోహితులు ఎల్‌వి శర్మ,



సాయినాథ్ ఆధ్వర్యంలో రుద్రహోమం నిర్వహించారు.అనంతరం చెరుకు శ్రీరామ్ గౌడ్ దంపతులు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటువేసిన మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి దంపతులు

వీర్నపల్లి ప్రభాత వార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం వీర్నపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి దంపతులు



గురువారం రోజు వీర్నపల్లి మండలంలో జరిగిన పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా వ ట గి శా ం ు , ఈ సందర్భంగా వీర్నపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి మాట్లాడుతూ తను ఈ ఎన్నికలతో కలిపి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడం మూడోవ సారి అని అన్నారు ఎలాంటి ఎన్నికలైన సరే ప్రజలు రాజ్యాంగం కల్పించిన తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా ఉపయోగించుకోవాలని అన్నారు ముఖ్యంగా విద్యావంతులు యువతి యువకులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి మంచి నిజాయితీ పారుదైన నాయకున్ని ఎన్నుకోవాలని అన్నారు

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్న పట్టభద్రులు,ఉపాధ్యాయులు.

ఎల్లారెడ్డి పేట మండల ఫిబ్రవరి 27.

ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నేడు నిర్వహించిన ఎం ఎల్ సి ఎన్నికల పోలింగ్ లో అధిక శాతం ఓట్లు పోలయ్యాయి. పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థులకు ఓటు వేయడానికి మండలంలోని పలు గ్రామాలకు చెందిన పట్టభద్రులు పోలింగ్ కేంద్రానికి



వెళ్లి స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎల్లారెడ్డి పేటకు చెందిన కార్తీక్ రెడ్డి మిత్రబృందం, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య హేమలత దంపతులు వారి కుమారుడు,జిల్లా రెడ్డి సంగం అధ్యక్షుడు గుండా రవు కృష్ణారెడ్డి దంపతులు,స్థానిక ఐ టి ఐ ప్రిన్సిపాల్ మహేందర్ రెడ్డి దంపతులతో పాటు పలువురు బి ఆర్ ఎస్ పార్టీ కి,కాంగ్రెస్ పార్టీ,బిజెపి పార్టీలకు చెందిన పట్టభద్రులు,ఉపాధ్యాయ ఎం ఎల్ సి కి విశ్రాంత ఉపాధ్యాయులు, వర్కింగ్ ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, అడ్వొకెట్లతో పాటు నూతనంగా ఓటును పొందిన పట్ట బద్రులు తమ ఓటు హక్కును విని యోగించు కున్నారు. ఎల్లారెడ్డి పేట మండలంలోని 1441 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి వుండగా 956 మంది పట్ట భద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కోగా 88 మంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయ ఎం ఎల్ సి కి ఓటు హక్కు కలిగి వుంటే 77 మంది ఉపాధ్యాయులు తమ ఓటును నచ్చిన వారికి వేసి రాజ్యాంగం కల్పించిన ఓటు విలువను కాపాడారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

ఇల్లంతకుంట, ప్రభాతవా

ఇల్లంతకుంట మండలంలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు సెక్టార్ అధికారి కిషోర్ పేర్కొన్నారు . 1316 మంది పట్టభద్రులు ,67 ఉపాధ్యాయ లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు . ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు పేర్కొన్నారు .ఎన్నికల సరళిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ఉదయం పరిశీలించారు. ప్రశాంతంగా జరిగేలా అధికారులను ఆదేశించారు . ఏర్పాట్ల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు రిపోర్ట్ అందజేయాలని అధికారులను ఆదేశించారు .



## గంభీరావుపేటలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

గంభీరావుపేట. ప్రభాతవార్త

గంభీరావుపేట మండలంలో గురువారం జరిగిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండల వ్యాప్తంగా



1226 పట్టభద్రులకు గాను 854 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాను మండల వ్యాప్తంగా 66 మంది ఉపాధ్యాయులకు గాను 65 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల స్థాయిలో పట్టభద్రుల పోలింగ్ 70 శాతం జరిగింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఒకరు మినహా పూర్తిస్థాయి లో ఉపాధ్యాయులు ఓటింగ్ లో పాల్గొన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి రెండు నిమిషాలు ఆలస్యంగా రావడంతో వారు ఓటు హక్కు వినియోగించకుండానే వెనుతిరిగి వెళ్లారు. పోలింగ్ పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రశాంతా వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లా పరిధిలోని సిరిసిల్ల,తంగలపల్లి లోని పలు పోలింగ్ కేంద్రాలు పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు, సిబ్బంది అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉందన్నారు .ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు బందోబస్తు కొనసాగుతుందని,ఎన్నికలు పూర్తి ఆయన తరువాత కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ చేరే వరకు పటిష్ట భద్రత , రూట్ బందోబస్తు చేయడం జరిగిందని ,ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు, పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు. ఎస్పి వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ సీఐ కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ వార్షికోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

శ్రీ భక్త మార్కండేయ 22వ వార్షికోత్సవ వేడుకలు గురువారము గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో ఘనంగా జరిగాయి. వార్షికోత్సవం పురస్కరించుకొని అభిషేకము, నవ చండీయాగము, శివకళ్యాణము తోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల బంత్రోత్సవాలతో శివ కళ్యాణం జరిపించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి వార్షికోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళ హారతులు కట్నకానుకలు సమర్పించుకొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీతో పాటు భక్త బృందం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో



నిర్వహించిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం సందర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 379, 380, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం 189 లను కలెక్టర్ సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

### పట్టబద్రులది 68.51 శాతం...

### టీచర్లది 94.63 శాతం....

సిరిసిల్ల బ్యూరో , ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల కోసం జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రాలు ఏర్పాటు చేసి పోలింగ్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.జిల్లాలో 677 మంది పురుషులు, 273 మంది మహిళా టీచర్లు మొత్తం 950 మంది ఉండగా, టీచర్స్ పురుషులు 640, మహిళలు 259 మంది మొత్తం 899 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 94.63 గా నమోదయింది. పట్టబద్రులు 13, 772 పురుషులు 8,625 మంది, మహిళలు మొత్తం 22,397 ఉన్నారు. వీరిలో 9,523 మంది పురుషులు 5,821 మంది మహిళలు మొత్తం 15,344 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 68.51 గా. నమోదయింది

## ప్రసన్న హరికృష్ణ గెలుపుకు భాగస్వాములైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### గజ్జెల ప్రశాంత్ బి ఎస్ పి వీర్నపల్లి మండల అధ్యక్షులు,,,,

వీర్నపల్లి ప్రభాత వార్త



ఉమ్మడి కరీంనగర్, మెదక్,ఆదిలాబాద్,నిజామాబాద్ జిల్లాలలో గురువారం రోజు జరిగిన పట్టభద్రుల లీలిద ఎలక్షన్స్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల వివిధ గ్రామాల ఓటర్లు ఉద్యోగ,ఉపాధి రీత్యా దూర ప్రాంతాల నుంచి వచ్చి ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా, ప్రజాస్వామ్యాన్ని కాపాడుటకు బహుజన రాజ్యం కోసం బాటలు వేద్దామని స్వచ్ఛందంగా వచ్చి బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి అయిన ప్రసన్న హరికృష్ణ కు మీయొక్క అమూల్యమైన ఓటు వేసి తన గెలుపులో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికీ వీర్నపల్లి మండల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు

# జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో ఫుడ్‌బోర్డు వంతెన నిర్మించండి..

## ఎంపి ఈటలకు కాంగ్రెస్‌నేతల వినతి పత్రం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:
దక్షిణ మధ్య రైల్వేలో ఖాజీపేట నుండి బలార్షా వరకు ఉన్న పెద్ద రైల్వే స్టేషన్‌లలో రైల్వేశాఖకు ఆదాయం సమకూరుస్తున్న రైల్వే స్టేషన్‌లలో రామగుండం రైల్వే స్టేషన్ తర్వాత, జమ్మికుంట రైల్వే స్టేషన్ రెండోవ స్టేషన్‌గా దక్షిణ మధ్య రైల్వే ఆర్థిక ఘణంగాలు వెల్లడిస్తున్నాయి. ప్రతినిత్యం జమ్మికుంట రైల్వే స్టేషన్ నుండి ఇటు న్యూఢిల్లీ రూట్‌లో అటు సికింద్రాబాద్, విజయవాడలో నిత్యం సుమారు రెండు వేల మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. సుమారు రెండు వందల నుండి నాలుగు వందల వరకు, నిత్యం రిజర్వేషన్ వరకు దేశంలోని అనేక ప్రాంతాలకు ఇక్కడ రిజర్వేషన్ సదుపాయం ఉంది. దీనితో రైల్వే స్టేషన్ అర్థరాత్రి వేళలలో తప్ప, ఉదయం 4గంటల నుండి రాత్రి 12గంటల వరకు రైల్వేస్టేషన్ సందడిగా ఉంటుంది. ఈ రైల్వే స్టేషన్‌ను ఆనుకుని, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో సుమారు 20వేల మంది జనాభా ఉంటారు. రైల్వే ఆర్‌వోబి బ్రిడ్జి నిర్మాణం జరిగిన తర్వాత 50 మీటర్ల దూరంలో ఉన్న రైల్వే స్టేషన్‌కు కొత్తపల్లి గ్రామస్తులు సుమారు కిలో మీటర్ జమ్మికుంటకు రావల్సి వస్తుంది. రైల్వేస్టేషన్ మూడు ఫ్లాట్‌ఫారంల మధ్యన రైల్వే శాఖ ఫుట్ బోర్డు వంతెన తక్షణమే చేపట్టాలని, ప్రతియేట వందలకోట్ల ఆదాయం ఇస్తున్న స్టేషన్‌లో వంతెన లేకపోవడంతో, రైల్వే ప్రమాదాలలో వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని, తక్షణమే రైల్వే ఫుడ్‌బోర్డు వంతన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని గురువారం రాష్ట్ర మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌కు జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు యండి సలీంపాషా, కొత్తపల్లికి చెందిన మరో వంద మంది సామాజిక కార్యకర్తల సంతకాలతో వినతి పత్రం సమర్పించారు. ఈ సంఘటనపై తప్పనిసరిగా అధిష్టానం, రైల్వే ఉన్నతాధికారులతో సంప్రదించి, రైల్వే ఫుడ్‌బోర్డు వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చానట్లు కసుబోజుల వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లితో పాటు ధర్మారం, రామన్నపల్లి, ఇతర ప్రాంతాలకు చెందిన మరికొంత మంది తకు క్రవ దూరంలో ప్రయాణించేందుకు రైల్వే ట్రాక్ దాటడానికి 2వ నెంబర్ ఫ్లాట్ ఫాం నుండి 1 నెంబర్ ఫ్లాట్ ఫాం రావడానికి కొత్తపల్లి, ధర్మారం, రామన్నపల్లి, ఇతర ప్రాంతాల వారు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, రోజు వారి దినసరి కూలీలు, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవారు, ఆసుపత్రులకు వెళ్లే పేషంట్లు, బస్టాండ్‌కు వెళ్లేవారు, వివిధ అవసరాల నిమిత్తం వందలాది మంది రైల్వేట్రాక్ దాటుతూ ఇరువైపుల వస్తుపోతుంటారు. ఈ విధంగా దాటడం వల్ల ఇప్పటికే గడిచిన 10 సంవత్సరాల కాలంలో 100మందికి పైగా మృత్యువాత పడ్డారని, వారం రోజుల క్రితం కొత్తపల్లికి చెందిన ఒక మహిళ రైల్వేట్రాక్ దాటుతుండగా, రైలు ఢీకొట్టడంతో అక్కడిక్కడే తునతునకలు అయిపోయింది. దీంతో కొత్తపల్లి వాసులు సంవత్సరాల తరబడి ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్నిమార్లు మొరపెట్టుకున్న ఆలోచించే నాథుడే కరువయ్యాడు. ఎట్టకేలకు రాజకీయాలకు అతీతంగా కొత్తపల్లి ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడేందుకు అనివార్యమైన ఈ ఫుడ్‌బోర్డు వంతెన నిర్మాణానికి ఏ రాజకీయ పార్టీనైన, ఆ శాఖకు చెందిన ఏ ఉన్నతాదికారులైన ప్రజలతో కలిసి వారిని సంప్రదించి,



వంతెన నిర్మాణం సాధిస్తామని వెంకన్న పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగి 15మాసాలు గడుస్తున్న తరుణంలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి ప్రజల పక్షాన, అభివృద్ధి పనుల కోసం జమ్మికుంట ప్రాంతం నుండి ఎంపిగా ఎన్నికైన ఈటల రాజేందర్ వద్దకు వెళ్లి అభ్యర్థించడం ఇదే మొదటిసారి. నియోజకవర్గంలో 24సంవత్సరాల సంబందాలు ఉన్న నియోజకవర్గ ప్రజలు, పలు రాజకీయ పార్టీల నేతలు వారి వ్యక్తిగత పనుల కోసం నిత్యం అనేక మంది వెళ్లి వస్తుంటారు. నియోజకవర్గానికి సంబంధించిన అతిముఖ్యమైన పనికావడం, కరీంనగర్ జిల్లాకు సంబంధించిన పనికావడంతో ఎంపి ఈటల రాజేందర్ ఏ మేరకు స్పందిస్తాడో.. వేచి చూడాల్సిందే.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటర్ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ఉదయం 10 గంటల వరకు 6శాతం పట్టభద్రులు, 13శాతం ఉపాధ్యాయుల పోలింగ్

### పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
జిల్లాలో జరుగుతున్న పట్టభద్రులు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు



కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న పట్టభద్రులు, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ శాసన మండలిలో గ్రాడ్యుయేట్స్, టీచర్స్ స్థానాల కోసం ఎన్నికల పోలింగ్ జరుగుతుందని, 36 పోలింగ్ కేంద్రాలలో గ్రాడ్యుయేట్స్, 14 పోలింగ్ కేంద్రాలలో టీచర్స్ తమ ఓటు హక్కు వినియోగిస్తున్నారని తెలిపారు. జిల్లాలో దాదాపు 31 వేల గ్రాడ్యుయేట్ ఓటర్స్, 1100 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారని, 7 రూట్‌లలో 50 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రతి దగ్గర జిల్లాలో పోలింగ్ సకాలంలో ప్రారంభమైందని, సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నారని, సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలిస్తున్నామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఉదయం 10 గంటల వరకు గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పురుషులు 1467 మంది, మహిళలు 621 మొత్తం 2088 మంది ఓటర్లు అనగా 6.73 శాతం, టీచర్స్ ఎన్నికలలో పురుషులు 100 మంది, మహిళలు 52 మొత్తం 152 మంది ఓటర్లు అనగా 13.68 శాతం పోలింగ్ జరిగిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్‌లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్‌లను తరలించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కోసం అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు కట్టు దిట్టంగా చేశామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లంతా పోలింగ్ లో పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణం... కమనీయం...

### - మామిడిపల్లిలో ఘనంగా శివపార్వతుల కల్యాణం
### - దాతల సహకారంతో భక్తులకు అన్నదానం

కొనరావుపేట, ప్రభాతవార్త.
కొనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీ మహాదేవి శివాయలంలో శివ పార్వతుల కల్యాణం కమనీయంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కల్యాణ వేదికను సుందరంగా ముస్తాబు చేశారు. అర్చకులు తిరునహరి కృష్ణ, కొంచకంటి హరిశర్మ, లక్ష్మణ్, స్వామివారి ఉత్సవ మూర్తులకు పట్టువస్త్రాలను అలంకరించారు. అనంతరం స్వామివారి ఎదుర్కోలు ఘట్టాన్ని నిర్వహించి, భక్తుల జేజే ద్వానాల మధ్య మంగళవాయిద్యాలు, మేళతాళాలు, వేద మంత్రోచ్ఛరణలతో ఉత్సవ మూర్తులను కల్యాణ మండపానికి తీసుకెళ్లి ఆశీనులు చేశారు. ఆలయ కమిటీ, దాతలు స్వామివారి వైపు, వేద పండితులు అమ్మవారి వైపు ఉండి స్వామివారి కల్యాణ తంతును



నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్ఛరణల నడుమ, భక్తుల శివనామస్మరణ మధ్య స్వామివారు అమ్మవారి మెడలో మంగళదారణ చేశారు. ఈ కల్యాణ వేడుకకు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కల్యాణాన్ని తిలకించారు. భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు దాతలు, గ్రామస్తుల సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తీపిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు కొక్కుల భారత, పన్నాల విజయ, మాజీ ఉప సర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులున్నారు.

# రామగుండం కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో
(గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.
పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రామగుండం కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగిందని పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల వ్యాప్తంగా 108 పోలింగ్ కేంద్రాలలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండంలోని రామగుండం జడ్పిహెచ్ఎస్ స్కూల్, గోదావరిఖనిలోని సెక్రేడ్ హార్ట్ స్కూల్‌లను సిపి ఎం.శ్రీనివాస్ క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను గురువారం సందర్శించి, ఎన్నికలు



జరుగుతున్న తీరును పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అప్రమత్తం గా ఉండాలని అధికారులకు, సిబ్బందికి సూచిం చారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎసిపిలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది మొత్తం 560 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. సమస్యాత్మక ప్రాంతాల లో ఇలాంటి అవాంఛనీయ సంఘ టనలు లేకుండా ముం దస్తు జాగ్రత్తలు, భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయి రిసెప్షన్ సెంటర్ చేరే వరకు పట్టిష్ట భద్రత రోడ్డు బందోబస్తు వేయడం జరిగిందని తెలిపారు. సిపి వెంట అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఆర్ఐ సంపత్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి ఉన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు ఖాయం

### కాంగ్రెస్ కు అండగానిలిచిన పట్టభద్రులు

### కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్ రావు ..

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులు అండగా నుంచి మద్దతు తెలిపారన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డీ కాలనీలోని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ వద్ద ఓటింగ్ సరళిని రాజేందర్ రావ్ పరిశీలించారు. కాంగ్రెస్ నేతలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కరీంనగర్ లోని కోతిరాంపూర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మంకమ్మ తోట, సైన్స్ వింగ్ కాలేజ్, ఆదర్శనగర్ లో గ్రాడ్యుయేట్స్ ఎన్నికల పోలింగ్ బూత్ ల వద్ద రాజేందర్ రావు ఓటింగ్ సరళిని పరిశీలించారు. స్థానిక నేతలతోనూ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముక్రంపుర లోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో తన గ్రాడ్యుయేట్



ఓటు హక్కును వెలిచాల రాజేందర్ రావు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని తెలిపారు. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కష్టానికి నిరుద్యోగులు గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున రాజేందర్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, ఆకుల నరసన్న, టేల భూమయ్య, కోడూరి రవీందర్ గౌడ్, కుంట రాజేందర్రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, బుదారపు శ్రీనివాస్, ఎండి సమద్, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా గురువారం కరీంనగర్ మంకమ్మ తోట ధన్ ఘర్ వాడి గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ లో ఓటు హక్కును కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వినియోగించుకున్నారు..తనకు ఓటు వేసి మద్దతు తెలిపిన కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల నియోజకవర్గాల్లోని పట్టభద్రులు నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.గెలుపు తనదే అని ధీమా వ్యక్తం చేశారు.

## మానకొండూర్ లో 67 పోలింగ్ నమోదు..

### క్యూలో గంటల తరబడి నిలబడలేక వెనుతిరిగిన పట్టభద్రులు..

*మానకొండూర్. ప్రభాతవార్త:*

మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఉమ్మడి మెదక్,నిజామాబాద్,ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం నిర్వహించగా ప్రశాంతంగా ముగిశాయి..మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల కోసం మూడు పోలింగ్ కేంద్రాలు, టీచర్ల పోలింగ్ కేంద్రం ఒకటి ఏర్పాటు చేశారు.మానకొండూర్ మండలంలో మొత్తం పట్టభద్రుల ఓట్లు 3548 ఉపాధ్యాయుల ఓట్లు 48 ఉన్నాయి.ఇందులో 937 మంది మహిళా పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోగా,1407 మంది పురుష పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.మొత్తం 2344 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.67శాతం పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు.మండలంలో 48 మంది ఉపాధ్యాయుల ఓట్లు ఉండగా,15 మంది మహిళా ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకోగా, 30 మంది పురుష ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలకు ఓటు హక్కును వినియోగించుకునేందుకు టీచర్లు, పట్టభద్రుల ఓటర్లు మధ్యాహ్నం తర్వాత నుండి వందల సంఖ్యలో తరలిరావడంతో పోలింగ్ కేంద్రాల వద్ద నుండి ఆరు బయట వరకు భారీ క్యూలో నిలబడ్డారు. భారీ క్యూ లైన్లను చూసిన కొందరు పట్టభద్రులు గంటల తరబడి క్యూలో నిలబడలేమని, ఎండ తీవ్రతకు భయపడి ఓటును వినియోగించకుండానే వెనుతిరిగి పోయారు. అంతేకాకుండా కొందరు మహిళలు వారి చిన్నారి పిల్లలతో వచ్చి వారి పిల్లలను వారి భర్త, కుటుంబ సభ్యుల వద్ద పిల్లలను ఉంచి గంటల తరబడి క్యూలో నిలబడవలసిన ఇబ్బంది ఏర్పడిందని పలువురు మహిళలు తెలిపారు. అధికారులు పట్టభద్రుల మరో రెండు లేదా మూడు కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేసి ఉంటే గంటల తరబడి క్యూలో నిలబడే అవసరం లేకుండా పోయేదన్నారు. ఓటు కోసం క్యూలో నిలబడితే సుమారు గంట నుండి గంటన్నర సమయం పడుతుందని అంత ఓపిక లేదంటూ వెళ్ళిపోతున్నామని ఆరోపించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల అధికారులు మరో రెండు పోలింగ్ కేంద్రాలతో పాటు , మరికొన్ని టెంట్లు వేసి ఉంటే బాగుండేదని సరిపడే టెంట్లు లేక ఎండలో నిలబడడానికి ఇబ్బంది ఏర్పడిందని వాపోయారు. 93.75 ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు.మానకొండూర్లో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



## ఘనంగా శివ కళ్యాణం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

పట్టణంలోని శివాలయాలలో ఘనంగా శివ కళ్యాణం నిర్వహించారు.



గురువారం శివనగర్ శివాలయంలో శివ కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు . భక్తులు శివ కళ్యాణానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు . అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వనాలయంలో శివ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ఒడు బియ్యం సమర్పించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి..

### మాజీ ఆరేపల్లి.. జీవీఆర్..

*మానకొండూర్. ప్రభాతవార్త :*

ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు మానకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను గురువారం ఏర్పాటు చేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి నారాయణ, వారి సతీమణి డాక్టర్ అనురాధ ఎన్నికల పోలింగ్ కేంద్రాలకు చేరుకుని పట్టభద్రులతో కలిసి క్యూలో నిలబడి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి



మోహన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పోలింగ్ సరళిని పరిశీలించి, ఎన్నికల అధికారులను వివరాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి అడిగి తెలుసుకున్నారు. పట్టబద్రులంతా ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని పార్టీశ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు.

## అంగరంగ వైభవంగా సాంబ శివుని నాగేశ్వర రథోత్సవం

*బుగ్గారం ప్రభాతవార్త 27*

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సాంబుని గుట్ట వద్ద గల సంతాన సాఫల్య శ్రీ సాంబ శివ నాగేశ్వర ఆలయంలో గురువారం అంగరంగ వైభవంగా రథోత్సవం జరిగింది. మండలం తో పాటు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్,



ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వివిధ పార్టీల నాయకులు, స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు రథోత్సవం అనంతరం హమాలి సంఘం వారు అన్నదానం చేశారు. ఒగ్గు కళాకారులు తమదైన శైలిలో నృత్య కలా ప్రదర్శనలు నిర్వహించారు. శివ శక్తులు, శివ దీక్షా పరులు శివ తాండవంతో ఆలయం చుట్టూ రథాన్ని తిప్పుతూ భక్తులను ఎంతగానో ఆకట్టు కున్నారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన ఆధ్యాత్మిక ప్రముఖులు, భక్తులు స్వామి వారిని దర్శించు కొని మొక్కులు తీర్చుకున్నారు. చిన్నారులు, మహిళలు, భక్తులు స్వయంగా స్వ హస్తములచే స్వామి వారి రథాన్ని లాగి సంతృప్తి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## చిగురుమామిడి మండలం లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

*చిగురుమామిడి, ప్రభాత వా*

చిగురుమామిడి మండలంలో గురువారం రోజున జరిగిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలం లోని 17 గ్రామాలకు చెందిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ బూత్ లు, ఉపాధ్యాయులకు ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలో పట్టభద్రులు 2230 ఉండగా 1483 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మూడు బూతులలో కలిపి పోలింగ్ పట్టు బద్రుల ఓటింగ్ శాతం 66:50 కాగా, ఉపాధ్యాయ ఓటర్లు 51 మంది ఉండగా 49 మంది మాత్రమే ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 96:07 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికలు ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు ప్రశాంతంగా జరిగినట్లు తిమ్మాపూర్ సీఐ స్వామి తెలిపారు. ఎన్నికల కేంద్రాన్ని ఏసిపి పరిశీంచారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఎన్నికల ఏర్పాట్ల గురించి సీఐ స్వామిని స్వయంగా కేంద్రం వద్ద అడిగి తెలుసుకొని వెళ్లారు.



# ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి

### ఆర్టీసీ జేఏసీ వరంగల్ రీజినల్ కమిటీ

*ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బాలసముద్రం :*

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలన్న ప్రధాన డిమాండ్తో మరియు యూనియన్ల పునరుద్ధరణ, 2021 వేతన సవరణ, ఉద్యోగ భద్రత, తదితర 21 డిమాండ్లతో జేఏసీగా ఏర్పడి యాజమాన్యానికి మరియు ప్రభుత్వానికి, మా డిమాండ్లు పరిష్కరించాలని పలుమార్లు



విన్నవించినా కూడా ఫలితం లేకపోవడంతో సమ్మె నోటీస్ ఇవ్వాల్సి వచ్చిన విషయం మనందరికీ తెలిసిందే అని ఆర్టిసి కార్మికుల ఉద్దేశించి జేఏసీ నాయకులు అన్నారు. వరంగల్ వన్ డిపోవద్ద ఈరోజు గేట్ ధర్నాలో కార్మికుల ఉద్దేశించి జేఏసీ నాయకులు మాట్లాడారు. లేబర్ కమిషనర్ చర్చలకు పిలిచినా కూడా ఎన్నికల కోడ్ సాకు చూపించి, మేనేజ్మెంట్ చర్చలకు రాలేదని అన్నారు. చర్చల ద్వారా మన డిమాండ్లను పరిష్కరించి సమ్మెవైపు వెళ్ళకుండా చూడాల్సిన బాధ్యత మేనేజ్మెంట్ పై మరియు ప్రభుత్వానిపై ఉంది అని అన్నారు. సమ్మె సన్నాహక సమావేశాలలో భాగంగా, తేదీ. 28 ఫిబ్రవరి 2025 (శుక్రవారం) మధ్యాహ్నం రెండు గంటలకు, హనుమకొండలోని ఏకశిలా పార్క్ సమీపంలో వెనుక గల్లీలో గల సిపిఐ పార్టీ ఆఫీసులో, రీజియన్ సమ్మెసన్నాహక సమావేశం ఏర్పాటు చేయుటకు నిర్ణయించనైనది.. ఈ సమావేశానికి రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న (ఈయు), వైస్ చైర్మన్ థామస్ రెడ్డి (టీఎంయూ) కన్వీనర్ మోలానా ( ఎన్ఎంయు) కోకన్వీనర్స్ కత్తుల యాదయ్య( బి కే యు )సుద్దాల సురేష్ (బిడబ్ల్యూ యు ), యాదగిరి (కె.పి) విచ్చేయుచున్నారు అని అన్నారు. కావున ప్రతి డిపో నుండి డ్యూటీలు లేని సోదర, సోదరీమణులు( యూనియన్లకు అతీతంగా) మరియు రిటైర్మెంట్ అయిన సోదర, సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా ఎం.శ్రీనివాస్ , రీజనల్ సెక్రెటరీ (ఎంప్లాయిస్ యూనియన్), పి.హెచ్. యాకస్వామి, రీజనల్ సెక్రెటరీ, (ఎన్ఎంయు), జి.ఎస్ పాణి, (టిఎంయు) ..యు.ఆర్.కృష్ణ (బి కే యు) పిలుపునిచ్చారు.

## మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావ వేడుకలు

*పరకాల ఫిబ్రవరి 27 (ప్రభాత వార్త )*

మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పరకాల మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో నియోజకవర్గ ఇన్చార్జి పెండల రాములు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటా సాధించడానికి దశాబ్దాల సమస్య వర్గీకరణ అంశాన్ని పరిష్కరించుకోవడానికి సంఘటితం గా పోరాటాలు చేయడమే సరైన మార్గమని అన్నారు. 30 ఏళ్ల క్రితం మాదిగ జాతి అస్తిత్వం హక్కుల కోసం దండోరా ఉద్యమాలు చురుకైన నాయకత్వం పోషించినట్లు చెప్పారు. 2021 ఫిబ్రవరి 27న మాదిగ ఆకుల దండోరా సంఘాన్ని స్థాపించి నిరంతరం పోరాడుతూ జాతీయ రావాల్సిన ఆకుల కోసం పాలకులను ప్రశ్నిస్తూ ఉద్యమిస్తున్నామని తెలిపారు. జనాభా ధమాస ప్రకారం ఎస్సీలకు 11 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండెల సారయ్య, చిలక లింగయ్య, ఎల్లురి సారయ్య, చిలుక సాంబయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పెండెల సుకుమార్,పెండెల సదయ్య, పెండెల క్రాంతి,కేతపాక.రవి . భాష ,తిక్క కుమార్, వడ్ల నవీన్ పెండెల భరత్ తదితరులు పాల్గొన్నారు.



# యోగా గురువు శ్రీనివాస్ కు కాకతీయ పురస్కారం

*ఫిబ్రవరి 27, ప్రభాతవార్త బాలసముద్రం :*

గత 25 సంవత్సరాలుగా యోగాలో పోశాల శ్రీనివాస్ చేస్తున్న విశేష సేవలను గుర్తించిన ఇండస్ ఫౌండేషన్ వారు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హనుమకొండలో జరిగిన కార్యక్రమంలో కాకతీయ పురస్కారాన్ని ముఖ్య అతిథి మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారి చేతుల మీదుగా అందించటం జరిగిందని పురస్కార



గ్రహీత యోగ గురువు పోశాల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భావించి, మానసిక మరియు శారీరక ప్రశాంతతకు యోగా దోహదపడుతుందని భావించి గత 25 సంవత్సరాలుగా భారతీయ సనాతన ధర్మంలోని యోగ విద్యను 150 గ్రామాలలో సుమారు రెండు లక్షల మందికి యోగాలో ఉచిత శిక్షణను అందించినందుకుగాను ఈ పురస్కారం లభించిందని తెలియజేశారు. యోగా శిక్షణతో పాటు అనేక దేశభక్తి, ఆధ్యాత్మిక,సామాజిక మరియు సాంఘిక కార్యక్రమాల్లో చేసిన విశేష సేవలను గుర్తించి ఇండస్ ఫౌండేషన్ అధినేత ఏనుగుల రాకేష్ రెడ్డి ని పురస్కారానికి ఎంపిక చేయటం చాలా ఆనందంగా ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇండస్ ఫౌండేషన్ అధినేత ఏనుగుల రాకేష్ రెడ్డి, శ్రీ సి ఎస్ రంగరాజన్, చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు, స్వామి ప్రణవానంద దాస్ , జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత సమ్మయ్య, మాజీ ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి.దయాకర్ రావు, తాటికొండ.రాజయ్య, వొడితల.సతీష్ బాబు పాల్గొన్నారు.

# ప్రశాంతంగాముగిసిన ఉపాధ్యాయఎమ్మెల్సీ ఎన్నికలు

### 92శాతం పోలింగ్

*పరకాల ఫిబ్రవరి 27 (ప్రభాత వార్త*

పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గురువారం జరిగిన నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో 141 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 130 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు



పోలింగ్ అధికారి నారాయణ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల సరళి జరిగింది. వెబ్క్యామ్ ద్వారా ఎన్నికల అధికారులు పోలింగ్ను పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద సీఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో , ఎస్సై శివ కృష్ణ భారీబందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఆర్పీఎఫ్, సివిల్ సిబ్బందితో పహారా ఏర్పాటు చేశారు. అనుమతి లేనిది ఎవర్ని కూడా లోనికి అనుమతి ఇవ్వలేదు. దీంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ను అమలు చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

### పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*ఫిబ్రవరి 27, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం నిర్వహించగా వరంగల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయ ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. జిల్లాలో మొత్తం 2352 మంది ఓటర్లు ఉండగా 94.13 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 13 మండలాలలోని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది. ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడం తో పాటు సెంట్రల్ డిసిపి షేక్ సలిమాతో కలిసి వరంగల్ పట్టణంలోని ఇస్లామియా కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించగా, జిల్లాలోని 13 మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. జిల్లాలోని 13 మండలాలలో 2352 ఓట్లకు గాను 2214 ఓట్లు94.13 శాతంతో నమోదయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.

## కోలాహలంగా పంగిడిమల్లన్న పెద్దపట్నం

*తరిగొప్పుల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని అబ్దుల్ నాగారం గ్రామ శివారులో గల పంగిడి మల్లన్న జాతర శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జాతరను




అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం తెల్లవారుజామున ఒగ్గు పూజారులు బెల్లం పరమేశ్వర్, నర్సయ్య బృందంతో పంచవర్ణాలతో స్వామివారి పెద్దపట్నం వేశారు. రాత్రిళ్ళు ఆలయ ప్రాంగణంలో శివజాగరణ చేసిన భక్తులు స్వామివారి పెద్దపట్నం తిలకించి భక్తి పారవశ్యంతో పరవశించి పోయారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. కార్యక్రమంలో మేకల రాజు,కసాని బాలయ్య, గడ్డి మొగిలి,బుట్టి శ్రీశైలం,గట్టయ్య,కుంభం రమేష్,సంపత్, భిక్షపతి, కనకయ్య,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన డీసీపీ

*రఘునాథపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని జెడ్ పీఎస్ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. 47మంది ఓటర్ ఉండగా 40మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ పోలింగ్ స్టేషన్ సందర్శించి పోలింగ్ సరళని పరిశీలించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

గొల్లపల్లి (ప్రభాతవార్త) :
గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి కరీంనగర్, మెదక్, అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నిక కోసం గొల్లపెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల కోసం రెండు పోలింగ్ కేంద్రాలను, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కోసం ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గొల్లపల్లి మండలంలో 1437



మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి ఉండగా 969 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు పురుషులు 629 మంది,340 స్త్రీలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి 12 మంది ఓటు హక్కు కలిగి ఉండగా 100 ఓటు హక్కును వినియోగించుకున్నారు మధ్యాహ్నం పూట ఓటు హక్కు వినియోగించుకోవడానికి అధిక సంఖ్యలో రావడంతో త్రాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,బిజెపి నాయకులు కస్నం అంజయ్య పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పట్టభద్రుల స్వతంత్ర అభ్యర్థి రాజసుమన్ రావు ఓటర్లను ఓటు అభ్యర్థించారు.తాహసిల్దార్ వరదన్ పోలింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించారు.పోలీంగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై చిర్ర సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు

## యూరియా కోసం రైతుల అవస్థలు

ఎగొల్లపల్లి (ప్రభాతవార్త) :
యూరియా దొరకక రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొసైటీల వద్ద పడిగాపులు కాసిన బస్తాలు దొరకడం లేదు.గొల్లపల్లి మండలంలో సొసైటీలు గొల్లపెల్లి, చెందోలి సొసైటీలలో యూరియా గురువారం కేవలం రెండు లారీలు



రావడంతో రైతులకు సరిపడా అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు అధిక సంఖ్యలో రైతులు రావడంతో సొసైటీ సిబ్బంది ఆధార్ కార్డుకి మూడు బస్తాల చొప్పున పంపిణీ చేశారు అందరికీ సరిపోవన్న ఉద్దేశంతో యూరియా పంపిణీ టైంలో రైతులు ఎగబడ్డారు.అందరికీ అందకపోవడంతో రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు రోజంతా పడిగాపులు కాసినా కొందరికే యూరియా అందడంతో మిగిలిన వారు అసహనం వ్యక్తం చేశారు.ఫర్టిలైజర్ షాపులలో యూరియా దొరకకపోవడంతో సొసైటీల వద్ద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఫర్టిలైజర్ షాపులకు పంపించాల్సిన డీలర్లు యూరియాతో పాటు ఇతర క్రిమిసంహారక మందులు తీసుకుంటేనే యూరియా పంపిస్తామంటున్నారని ఫర్టిలైజర్ షాప్ యజమానులు అంటున్నారు దానివల్ల తమకు నష్టం వాటిల్లుతుందని వారు యూరియా బస్తాలు తెప్పించడానికి విముఖత వ్యక్తం చేస్తున్నారు.రైతులకు సరిపడా యూరియా కోసం ఇండెంట్ పెట్టామని రైతులు ఆందోళన చెందవద్దని శుక్రవారం కూడా యూరియా లారీలు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ అధికారి కరుణ తెలిపారు.కాగా ప్రస్తుతం రైతులకు సుమారు 6 నుండి 10 లారీల వరకు యూరియా అవసరం పడుతుండగా సరిపడా రాకపోవడంతో సరైన సమయంలో యూరియా వల్లకపోతే దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అవసరం ఉన్న మేర యూరియా తెప్పించాలని రైతులు కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా సాంబ శివుని నాగేశ్వర రథోత్సవం

బుగ్గారం (ప్రభాతవార్త)
27 జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సాంబుని గుట్ట వద్ద గల సంతాన సాఫల్య శ్రీ సాంబ శివ నాగేశ్వర ఆలయంలో గురువారం అంగరంగ వైభవంగా రథోత్సవం జరిగింది. మండలం తో పాటు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వివిధ పార్టీల నాయకులు, స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు రథోత్సవం అనంతరం హమాలి సంఘం వారు అన్నదానం చేశారు. ఒగ్గు కళాకారులు తమదైన శైలిలో నృత్య కళా ప్రదర్శనలు నిర్వహించారు. శివ శక్తులు, శివ దీక్షా పరులు శివ తాండవంతో ఆలయం చుట్టూ రథాన్ని తిప్పుతూ భక్తులను ఎంతగానో ఆకట్టు కున్నారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన ఆధ్యాత్మిక ప్రముఖులు, భక్తులు స్వామి వారిని దర్శించు కొని మొక్కులు తీర్చుకున్నారు. చిన్నారులు, మహిళలు, భక్తులు స్వయంగా స్వ హస్తములచే స్వామి వారి రథాన్ని లాగి సంతృప్తి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గట్టగల్ల ఎల్లయ్య స్మారక స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న గోద శ్రీరాములు.

**గట్ట గల ఎల్లయ్య సేవలు వెలకట్టలేనివి : సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు**

రాజపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త
రాజపేట మండలం పాము కుంట గ్రామంలో గట్టగళ్ళ ఎల్లయ్య 20వ వర్ధంతి గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఎల్లయ్య పేద ప్రజల కోసం శ్రమించారని ఆయన చేసిన సేవలు కొనియాడారు. భూ పోరాటాలు నిర్వహించి పేదలకు భూమి పంచిన ఘనత ఎల్లయ్యకు దక్కింది



అన్నారు. నిరుపేదలకు ఇండ్లు, పింఛన్లు గ్రామంలో పేద ప్రజల సమస్యల కోసం కృషి చేశారన్నారు.ఎల్లయ్య సిపిఐ మండల కార్యదర్శిగా ఉన్నప్పుడు గ్రామంలో సర్పంచ్ పదవి కూడా సిపిఐపార్టీ కైవసం చేసుకున్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నది అన్నారు. ఎల్లయ్య స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ జెండాను రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లూరు రాజయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, గొడుగు నరసింహులు, కుటుంబ సభ్యులు బాబురావు, మాచర్ల నరసయ్య నంద మల్లేశం నంద బిక్షపతి గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం వద్ద బిజెపి తపస్ నాయకులతో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు

**ఊట్కూరు అశోక్ గౌడ్ పులి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు ఖాయం : బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్**

రాజపేట ఫిబ్రవరి 27 ప్రభాతవా
టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ రంగారెడ్డి ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన పులి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు ఖాయమని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ భీమా వ్యక్తం



చేశారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లాలోని పాలెం మండలాలలో పోలింగ్ కేంద్రాలను ఆయనే పరిశీలించిన తర్వాత రాజపేటలో విలేకరులతో మాట్లాడారు. పోలింగ్ సరళిని ఆయన అడిగి తెలుసుకున్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, దాచేపల్లి శ్రీనివాసులు నిండు భగవాన్ రెడ్డి, పెట్టు గాండ్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట లో భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ

రాజపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త
రాజపేట మండల కేంద్రంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం అర్ధరాత్రి పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిమాన్విత అతి పురాతన శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆధ్వర్యంలో ఈ పల్లకి సేవ జరిగింది ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ అంతకుముందు మహన్యాస పూర్వక రుద్రాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు పంచామృత పలరసాల అభిషేకాలతో స్వామివారిని కొలిచారు. నగునూరు రాజు, సోమయ్య, మార్త జగదీశ్వర్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, బిజుగం చంద్రశేఖర్, మాశెట్టి శ్రీనివాసులు, ఇమ్మడి శ్రీనివాసులు, బల్ల దామోదర్, రంగా నర్సింలు, బిర్రు శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, బుడమ సత్యనారాయణ, దంపతులతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నమిలలో సత్యసాయి ఆలయ 48 వ వార్షికోత్సవ వేడుకలు

రాజాపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవా
రాజపేట మండలం నమిల గ్రామంలో సత్యసాయి ఆలయ 48వ, వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు భజనలు జరిగాయి. ఓంకార సుప్రభాతంతో కార్యక్రమాలనుకు ప్రారంభించారు. నగర సంకీర్తన ప్రతాకావిష్కరణ, అభిషేకాలు అష్టోత్తర శతనామావళి, భజన మంగళహారతి నారాయణ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాజపేటలో నూరు శాతం పోలింగ్ నమోదు

రాజాపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త
టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో జరగగా నూరు శాతం పోలింగ్ నమోదయిందని



పోలింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటలకు వరకు పోలింగ్ జరగగా ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. 144 సెక్షన్ అమలు చేశారు 46 మందిలో 35 మంది పురుషులు కాగా 9 మంది మహిళా టీచర్లు తమ ఓటును వినియోగించుకున్నట్లు చెప్పారు.

## తుర్కపల్లి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆర్డిఓ

**ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు**

తుర్కపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాత వా ర్త
తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. తుర్కపల్లి మండల మండలంలో 127 పోలింగ్ బూత్ లో 13 మంది ఓటర్లకు గాను 12 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్ శాతం 92.31 గా నమోదయింది. పదిమంది పురుషుల కు పది మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముగ్గురు మహిళలకు ఇద్దరు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్, ఆర్ ఐ జహంగీర్, సిహెచ్.టి రాజయ్య , ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**మోటకొండూర్ మండలంలో 96.15 శాతం పోలింగ్ నమోదు**

మోటకొండూర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త
వరంగల్ ,ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం మోటకొండూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగి



సాయి ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా అదరపు కలెక్టర్ వీరారెడ్డి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. మండలంలో 96.15 శాతం పోలింగ్ నమోదయిందని తాసిల్దార్ నాగదివ్య తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటలకు వరకు పోలింగ్ జరగగా ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు 26 మందిలో 20 మంది పురుషులు కాగా 5 మంది మహిళా టీచర్లు తమ ఓటును వినియోగించుకున్నట్లు చెప్పారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు-బారులు తీరిన పట్టభద్రులు



చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి మండలంలో పట్టబద్దుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి ఉదయం ఎనిమిది గంటలకే పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఉదయం ఎనిమిది గంటలకు మందకోడిగా సాగిన మధ్యాహ్నం 3 గంటలకు పట్టభద్రులు భారీ సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకోవడానికి తరలివచ్చారు దీంతో నాలుగు గంటలకు సమయం ముగిసినప్పటికీ అభ్యర్థులకు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేశారు నాలుగు తర్వాత కొత్త ఓటర్లను ఎవరిని కూడా లోపలికి అనుమతించలేదు చొప్పదండి మండలంలో పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు 323 పోలింగ్ బూత్ లో 73 324 పోలింగ్ బూత్ లో 68.78 పోలింగ్ బూత్ 325లో 67.98 శాతం పోలింగ్ బూత్ 326 లో 66.07 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు నాలుగు పోలింగ్ బూతులలో 69.23 నమోదయింది కానీ పట్టభద్రులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ప్రాధాన్యత ఓటు ఉండడంతో ఎవరికి ఏ ప్రార్ధనత ఉందో చెప్పలేని సంకట పరిస్థితిలో ఈ పోలింగ్ జరిగినట్లు విశ్వాసనీయ సమాచారం ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ మహేష్ మహంతి ఆదేశాల మేరకు సీఐ ప్రకాష్ గౌడ్ ఎస్ఐ గొల్లపల్లి అనూష గట్టి బందోబస్తు చర్యలను చేపట్టారు ఎన్నికలు ఎలాంటి అవాంఛిన సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరిగాయి వీటి ఫలితాలు మార్చి మూడున ప్రకటిస్తారు

# జిల్లాలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా పట్టభద్రుల స్థానానికి 68.50శాతం, ఉపాధ్యాయుల స్థానానికి 94.42శాతం పోలింగ్ నమోదు పోలింగ్ కేంద్రాల్లో తనిఖీ**



పెద్దపల్లి జిల్లా బ్యూరో/గోదావరిఖని, ప్రభాతవార్త.

జిల్లాలో ప్రశాంతంగా జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎన్నికల పోలింగ్ ముగిసిందని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా అన్నారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న పట్టభద్రులు, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా మాట్లాడుతూ, జిల్లాలోని 50 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయని, సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరిగిందని, గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పురుషులు 13098 మంది, మహిళలు 8160, మొత్తం 21259 మంది ఓటర్లు అనగా 68.50 శాతం, టీచర్స్ ఎన్నికలలో పురుషులు 611 మంది, మహిళలు 438 మొత్తం 1049 మంది ఓటర్లు అనగా 94.42 శాతం పోలింగ్ జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్‌లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించామని అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ గోదావరిఖనిలోని సెక్రెడ్ హర్ట్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో రామగుండం తహశీల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# వేంపల్లి లో వైభవంగా రథోత్సవం

మెట్ పల్లి(మల్లాపూర్),ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పురాతన శివాలయం లో గురువారం రథోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి భక్తులు శివాలయం లో మొక్కులు చెల్లించుకుని, కోరికలు విన్నవించుకున్నారు.సుమారు 1500 సంవత్స రాల చరిత్ర కలిగిన వేంపల్లి పురాతన శివాలయం లో రథోత్స వ కార్యక్రమం, మచ్చర్ల ఆది రెడ్డి, దశ రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో నిద్ర చేస్తే ఎలాంటి ఆపదలైన తొలిగిపోతాయని ఇక్కడ భక్తుల విశ్వాసం. పలువురు కోడెలు కట్టేసి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం: కలెక్టర్ పమేల సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలో మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు ,18 టీచర్స్ పోలింగ్ స్టేషన్లలో గ్రాడ్యుయేట్లు ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఎమ్మెల్సీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించారు. కరీంనగర్ లోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ బాక్స్ ఈ మేరకు అధికారులు తగిన ఏర్పాటు చేశారు. అంబేద్కర్ స్టేడియంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూముల 24 గంటల పాటు నిఘా నీడన పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. గురువారం అర్ధరాత్రి వరకు అన్ని జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూములకు చేరుకొనున్నాయి.15 జిల్లాల పోలింగ్ స్టేషన్లో నుంచి బ్యాలెట్ బాక్సులు ఎన్నికల సామాగ్రిని కరీంనగర్ అంబేద్కర్ స్టేడియానికి తీసుకురానున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీ చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 3లక్షల 55 వేల 159 ఉన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారు. అన్ని జిల్లాల్లో కలిపి 499 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 274 టీచర్స్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. 93 కామన్ పోలింగ్ స్టేషన్లు ( గ్రాడ్యుయేట్స్, టీచర్స్) ఏర్పాటు చేశారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో 773 పోలింగ్ స్టేషన్ల లో ఎన్నికలు జరిగాయి. కరీంనగర్ జిల్లాలో: కరీంనగర్ జిల్లాలో 71 వేల 545 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, 4 వేల 305 మంది టీచర్స్ ఓటర్లు ఉన్నారు. మొత్తం 103 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరిగింది. ఇందులో 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు కాగా, 18 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. రెవెన్యూ డివిజన్లో వారీగా పరిశీలిస్తే కరీంనగర్ రెవెన్యూ డివిజన్లో 69 గ్రాడ్యుయేట్, 12 టీచర్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజన్లో 16 గ్రాడ్యుయేట్ 6 టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ల లో ప్రశాంతంగా పోలింగ్ సాగింది. కరీంనగర్ జిల్లాలో మొత్తం 103 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 312 మంది పోలింగ్ ఆఫీసర్లు, 36 మంది రిజర్వు సిబ్బంది, మొత్తం 451 మంది పోలింగ్ విధుల్లో పాల్గొన్నారు. . జిల్లాలో 36 మంది మైక్రో అబ్జర్వర్లు, 12 మంది సెక్టార్ ఆఫీసర్లు విధులు నిర్వర్తించారు. కొన్ని చోట్ల ఆరు ఏడు గంటల వరకు కూడా పోలింగ్ జరిగింది. పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. మార్చి మూడో తేదీన సోమవారం రోజున ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు నిర్వహించ నున్నారు. కౌంటింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించడానికి ఇప్పటికే అధికారులకు సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు కౌంటింగ్ నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పటిష్టమైన బందోబస్తు మధ్య ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు జరగనుంది.

# చొప్పదండి వార్త



## పాముకాటుతో మృతి చెందిన మల్లారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి అనుబంధ గ్రామమైన భీరం రాజయ్య పల్లికి చెందిన ఎర్రం మల్లారెడ్డి పాము కాటుతోమృతి చెందినట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు మండల పరిధిలోని రేవల్లి శివారులో పొలం పనులు చేస్తుండగా ఎర్రం మల్లారెడ్డికి పాముకాటు వేసింది వెంటనే చొప్పదండి ప్రభుత్వాసుపత్రికి తీసుకొని వచ్చి ఇంజక్షన్ వేయించుకొని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో నగునూరు వద్ద చనిపోయినట్లు తెలిపారు మృతుని భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి/గంగాధర ప్రభాతవార్త



చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ మేరకు తన ఓటు హక్కును వినియోగించుకొని పట్టభద్రులందరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పట్టబద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జాబ్ క్యాలెండర్ను రూపొందించి నిరుద్యోగ నిర్మూలనకోసం ప్రత్యేక చర్యలు చేపడుతుందని అన్నారు పట్టపద్రులు తమ విజ్ఞత కలిగిన అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలు తీరుతాయని అన్నారు

## పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన ఎమ్మెల్యే,**

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నిక కొరకు గురువారం పట్టబదులకు, ఉపాధ్యాయ గ్రాడ్యుయేషన్ లకు వారి ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరిగే తీరును పరిశీలించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటు వచ్చిన పట్టభద్రులు వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో ఓటింగ్ జరిగే తీరును తెలుసుకున్నారు అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి బిజెపి నాయకుల తో కార్యకర్తలతో ఓటు హక్కును వినియోగించుకునే తీరును అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు మాజీ ప్రజా ప్రతినిధులు సింగిల్ విండో డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు ఉన్నారు అదేవిధంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి మండల అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్ బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## ఓటింగ్ సరళిని పరిశీలించిన జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త




కాంగ్రెస్ పార్టీ శాసనమండలి ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటింగ్ సరళిని నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పరిశీలించారు. ముందుగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ దురుసు ప్రవర్తనపై
# రెండవ రోజు న్యాయవాదుల నిరసన



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనికి చెందిన జూనియర్ న్యాయవాది నామతాబాద్ కిరణ్ జీపై గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేన రెడ్డి దురుసుగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ న్యాయవాదులు చేస్తున్న నిరసన గురువారం రెండో రోజు కొనసాగింది. గోదావరిఖని బార్ అసోసియేషన్ పిలుపు మేరకు న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించారు. దీంతో గోదావరిఖనిలోని మూడు మున్సిఫ్ కోర్టులతోపాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, అదనపు జిల్లా న్యాయస్థానంలో కోర్ట్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఐలు ఆధ్వర్యంలో నిరసన... గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి దురుసు ప్రవర్తనను నిరసిస్తూ అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చందాల శైలజ ఆధ్వర్యంలో న్యాయవాదులు మున్సిఫ్ కోర్ట్ కాంప్లెక్స్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న సిఐ న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించడం హేయమైన చర్యని అన్నారు. ఈ నెల 19న మైనర్ బాలున్ని పోలీసులు తీసుకెళ్తే అడిగినందుకు వెళ్లిన న్యాయవాదిపై ఈ విధంగా మాట్లాడడం సిఐకి తగదని, గతంలో ఇదేవిధంగా ప్రవర్తించి న్యాయవాదుల సమక్షంలో క్షమాపణ చెప్పిన సిఐ తిరిగి ఇదే విధంగా ప్రవర్తించడం దారుణమన్నారు. ఇప్పటికైనా సిఐ తన ప్రవర్తన మార్చుకోవాలని, పోలీస్ స్టేషన్‌కు న్యాయవాదులు, సామాన్య ప్రజలు న్యాయం కోసం వస్తారని. అలా వచ్చిన వారిపై దురుసుగా ప్రవర్తించరాదన్నారు. ఇప్పటికైనా సిఐ తన తీరు మార్చుకోవాలని, లేనట్లయితే ఆయన బదిలీ అయ్యేంతవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఉమర్, టౌన్ అధ్యక్షులు ఆసంపల్లి రవీందర్, కార్యదర్శి రామటెంకి శ్రీనివాస్, కోశాధికారి షానా వాజ్, శ్రీలత, రేష్మతోపాటు సీనియర్ జూనియర్ న్యాయవాదులు సీతకారి చంద్రశేఖర్, గుడికందుల భూమయ్య, సానం మురళీ, చెలికల శ్రీనివాస్, దాదా సలాం, పులిపాక రాజ్ కుమార్, రజిత, తిలక్ తదితరులున్నారు. బిఆర్ఎస్ మద్దతు కాగా న్యాయవాదులు చేస్తున్న నిరసనకు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్, రాష్ట్ర నాయకులు కౌశిక్ హరిలు సంఘీభావం తెలుపుతూ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ప్రజా పాలన పేరుతో ప్రజలకు అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని తెలిపి, అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సొంత ప్రయోజనాలను కోసం అధికారులను వాడుకుంటున్నారని, ఈనెల 19వ తారీఖున మైనర్ బాలున్ని పోలీసులు అదుపులోకి తీసుకుంటే అడిగేందుకు పోలీస్ స్టేషన్‌కి వెళ్లిన కిరణ్ న్యాయవాదిపై దురుసుగా ప్రవర్తించడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ ప్రవర్తన మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు సి.సత్యనారాయణ రెడ్డి, వేల్పుల మురళీధర్ యాదవ్, రాకం దామోదర్, ఎంచర్ల మహేష్, గొట్టె నరేష్, దాదా సలాం, పులిపాక రాజకుమార్, బొల్లి శ్రీకాంత్, టిబిజికెఎస్ నాయకులు మాదాసు రామ్మూర్తి తదితరులున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదుగురుపై కేసు నమోదు చేసిన ఎస్సై రమేష్

ఓదెల ప్రభాతవార్త.

హైదరాబాదుకు ఎలాంటి అనుమతులు లేకుండా బుధవారం రాత్రి సమయంలో గుంపుల భారత్ పెట్రోలియం బంక్ పక్కనగల రైస్ మిల్లు స్థలంలో అక్రమంగా ఇసుకను నిల్వ చేసి హైదరాబాద్ కు తరలించడానికి లోడ్ చేస్తుండగా ఒక కంటైనర్ లారీని మరియు లోడర్ని సీజ్ చేయడం జరిగిందని నిల్వ చేసిన దాదాపు 20 ట్రాక్టర్ల ఇసుక గుర్సి ఓదెల తహసిల్దార్ కు సమాచారం ఇచ్చామని నేరస్తులైన పెద్దిరెడ్డి జనార్దన్ రెడ్డి మణిదీప్ పొన్నగంటి సురేష్ కోరి భాస్కర్, రాజన్ కుమార్ లు ఉనుకమరియు ఇసుక ను కలిపి కంటైనర్ లో తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని ఇసుకను అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిలువచేసి హైదరాబాదుకు తరలించడానికి సిద్ధం చేస్తున్న నేరస్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను నిలువ చేసిన, తరలించిన చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకోబడును అని ఎస్ఐ హెచ్చరించారు

## ఓదెలలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ 73.05 నమోదు

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించగా మండలంలోని వివిధ గ్రామాల లో పట్టభద్రులు, ఉపాధ్యాయ గ్రాడ్యుయేషన్ కు సంబంధించిన ఓట్లు వేయటానికి ఓదెల జిల్లా పరిషత్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికకు ఓట్లు వేయటానికి బూతులు నిర్వహించగా బూతుల వారిగా బూత్ నెంబరు 251లో ఓట్లు 1105 కు గాను 811 ఓట్లు పోలయ్యాయి బూత్ నెంబర్ 252 లో 691 ఓట్లకు 501 ఓట్లు పోలయ్యాయని మొత్తం పట్టభద్రుల ఓట్లు 1796 గాను 1312 ఓట్లు పోలయ్యాయని ఉపాధ్యాయ గ్రాడ్యుయేషన్ ఓట్లు 50 కుగాను 47 ఓట్లు పోలయ్యాయని మండలంలో ఉన్న పట్టభద్రుల ఓట్లు 73.05 శాతం ఓట్లు నమోదు అయినట్లు ఎన్నికల పర్యవేక్ష అధికారులు కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వరరావు ఓదెల తహసిల్దార్ సునీత తెలిపినారు ఎన్నికలు ప్రశాంతంగా ముగియటానికి సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి పోత్కపల్లి ఎస్సై రమేష్ గౌడ్ బందోబస్తు ఏర్పాటు చేసినారు.



## బాలునికి తప్పిన పెను ప్రమాదం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో ఓ ఇంటి ముందు విద్యుత్ తీగ తెగి పడింది. విద్యుత్ సరఫరా ఉందని తెలియక ఆ వైరును గురువారం గ్రామానికి చెందిన బొడ్డు సుమ కుమారుడు అద్విక్ పట్టుకున్నాడు. దీంతో బాలుడు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీన్ని గమనించిన స్థానికులు అతన్ని కాపాడి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీగ తెగిపడి ఉండగా, పునరుద్ధరించడంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వహించడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు.

## నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు అందించాలి సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య బొగ్గు నాణ్యతపై అధికారులతో సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు అందించాలని సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య అన్నారు. బొగ్గు నాణ్యతపై జీఎం బి.వెంకటయ్య ఓసిపి 3 అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ముందుగా డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోజు వారి బొగ్గు నాణ్యతా వివరాలను తెలిపారు. సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం ఆదేశాల మేరకు బొగ్గు నాణ్యతపై ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. బొగ్గులో మట్టి, షెల్ రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బొగ్గులో మట్టి, షెల్ రావడం వల్ల బొగ్గు గ్రేడ్ తగ్గి సంస్థకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి ఎస్.మధుసూదన్, ఎస్ఓటూ జీఎం ఎం.రాముడు, వకీల్‌పల్లి గని ఏజెంట్ ఎ.నెహ్రూ, ఓసిపి 3 కాలరీ మేనేజర్ భారత్ కుమార్, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## బిజెపి గెలుపు ఖాయం
## - ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సెంటర్ వద్ద ప్రతాప రామకృష్ణ ప్రచారం



వేములవాడ, ప్రభాతవార్త.

పట్టభద్రులకు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయం ఖాయమని ఆ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సెంటర్ వద్ద ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ సరళిని చూస్తే ప్రజలు బిజెపి వైపే ఉన్నారని తేలిపోయిందని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌పై ప్రజలకు విసుగు వస్తుందని అన్నారు. ఎమ్మెల్సీకి జరుగుతున్న ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బిఆర్ఎస్‌కు ఓటర్లు చెమటలు పట్టించారని తెలిపారు. ప్రచారంలో బిజెపి శ్రేణులు ఓటర్లను బిజెపిని గెలిపించాలని కోరారు.

## కొనరావుపేటలో ప్రశాంతంగా పోలింగ్
## - పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్





కొనరావుపేట, ప్రభాతవార్త.

పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కొనరావుపేటలో ప్రశాంతంగా జరిగింది. ఉదయం 8గంటలకు పోలింగ్ ప్రారంభం అయ్యింది. సాయంత్రం 4గంటలకు పోలింగ్ ముగిసింది. పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించి, ఏమైనా సమస్యలున్నాయా అని ఓటర్లను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పోలింగ్ జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఎటువంటి





లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. కాగా కొనరావుపేట మండలంలో 1496 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లకు గాను 1010 మంది తమ ఓట్లు హక్కును వినియోగించుకోగా 67శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. అదేవిధంగా మండలంలో 35 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 34 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా 97శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కొనరావుపేట పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు.

# వైభవంగా శివ పార్వతుల ఊరేగింపు



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని శివాలయం ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండో రోజైన గురువారం శివ పార్వతుల ఊరేగింపు కు ఆలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్ తో పాటు సభ్యులు మంచిర్యాల పట్టణానానికి చెందిన మను కళా బృందం చే చేసిన నృత్యాలు, ప్రదర్శనలను గ్రామంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు వీక్షించి ముగ్ధులయ్యారు.

# నేడు చందనాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

## సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనికి సంబంధించి రేమేడియేషన్ మేషర్స్‌లో భాగంగా గని ప్రభావిత గ్రామమైన చందనపూర్‌లో నేడు సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని జిఎం బి.వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. చందనాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద శుక్రవారం ఉదయం 9గంటల నుంచి ఈ వైద్య శిబిరం జరుగుతుందని జిఎం తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో నిష్ణాత్కులైన సింగరేణి వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. చందనపూర్ గ్రామానికి చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# శ్రీశైలం ఎమర్జెన్సీ సొరంగం సహాయక చర్యల్లో సింగరేణి రెస్క్యూ బృందాలు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

శ్రీశైలం ఎమర్జెన్సీ సొరంగం (ఎస్ఎల్‌బిసి) సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సింగరేణి రెస్క్యూ బృందాలు బయలు దేరి వెళ్లారని సింగరేణి ఆర్జీ 2 డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. ప్రమాద ఘటన జరిగిన వెంటనే సింగరేణి సిఅండ్ఎండి బలరాం ఆదేశాల మేరకు 16 మందితో కూడిన రెస్క్యూ బృందం టన్నెల్ వద్దకు చేరుకొని సహాయక పనులలో నిమగ్నమయ్యాయని తెలిపారు. అలాగే గురువారం మరో 100 మంది సభ్యులతో కూడిన రెస్క్యూ సిబ్బంది నాలుగు వాహనాలలో శ్రీశైలం ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్దకు బయలుదేరి వెళ్లాయని తెలిపారు. ఈ సహాయక చర్యల్లో పాల్గొనడానికి బయలు దేరి వెళ్లిన వారిలో రామగుండం, మందమర్రి, భూపాలపల్లి, కొత్తగూడెం రెస్క్యూ సిబ్బంది ఉన్నారని, ఈ ఘటనపై సంస్థ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని తెలిపారు.

# రామగుండంలో పోలీస్ రాజ్యం నడుస్తోంది

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు నాంతాబాద్ కిరణ్ జీ పట్ల సిఐ దురుసుగా ప్రవర్తించాడని ఆరోపిస్తూ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు న్యాయవాదులు విధులను బహిష్కరించగా, వారికి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన అని చెబుతూ రామగుండంలో పోలీస్ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. అంతర్గాం ఎస్ఐ బిఆర్ఎస్ పార్టీ నాయకులను పార్టీ మారకపోతే కేసులు పెడుతామని బెదిరిస్తున్నాడని ఆరోపించారు. గోదావరిఖని వన్ టౌన్ సిఐకి దొంగలను పట్టుకోవడంలో, గంజాయిని నియంత్రించడంలో శ్రద్ధ లేదని, హత్యలు జరుగుతుంటే నిందితులను పట్టుకోవడం చేతకావడం లేదని విమర్శించారు. ఒక కేసు విషయానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన న్యాయవాది కిరణ్ జీ పట్ల సిఐ దురుసుగా ప్రవర్తిస్తూ కనీస గౌరవం లేకుండా దూషించడం సరైంది కాదన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# వీణవంక శివాలయంలో మహా అన్నదానం



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని మహా శివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా రెండో రోజైన గురువారం శివాలయ ఆలయ కమిటి చైర్మన్ రామిడి శ్రీనివాస్ తో పాటు ఆలయ కమిటి సభ్యులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, శివాలయంలో పూజలు చేసి, అనంతరం సుమారు మూడు వేల మంది హాజరై భుజించారు.

# పెళ్లిరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో గురువారం పెళ్లిరోజుని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అనుముల భాస్కర్ - నవీన దంపతులు మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం పెళ్ళిరోజున మా ఇంటి ఆవరణలో మొక్కలను పర్యావరణ పరిరక్షణ కోసం తమ వంతుగా ప్రతి ఒక్కరూ నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గూడ కిషన్, చెంచు సంపత్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మల గుడి శివాలయంలో అన్నదానం



జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో వీణవంక మండలానికి చెందిన నీల నాగరాజు - శ్రీలత దంపతుల కూతురు నీల వైష్ణవి తొమ్మిదవ జన్మదినం సందర్భంగా సుమారు 200 మందికి అన్నదానం, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైష్ణవి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అన్నపూర్ణ సేవా సమితి వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అలాగే నీల నాగరాజు శ్రీలత దంపతులకు ఆలయ కమిటీ తరఫున ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగా వైభవంగా శివ పార్వతుల కళ్యాణం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నీలోజిపల్లి గ్రామంలో శివరాత్రి వైభవోపేతంగా జరిగింది. శ్రీ నీలకంఠేశ్వర స్వామి సహిత ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ శివ పార్వతుల కళ్యాణం, లింగోద్భవ మహా రుద్రాభిషేకం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నుల పండుగగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనుముల భాస్కర్ - నవీన, వైస్ ఎంపిపి కొనుకటి నాగయ్య, ఎర్ర కిషన్ రేణుక, తిమ్మాపురం సత్తయ్య, కదిరే రవి, శివ, స్వాములు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంథని వార్త



# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు - ముత్తారంలో 77.34శాతం పోలింగ్



ముత్తారం, ప్రభాతవార్త.

ఎమ్మెల్సీ పట్టభద్రుల, టీచర్ల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గురువారం ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం



4గంటల వరకు కొనసాగింది. ముత్తార మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 162, 274 పోలింగ్ స్టేషన్లలో మండలంలోని పట్టభద్రులు, టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 162 పోలింగ్ స్టేషన్‌లో 17 మంది టీచర్లకు ఓట్లు ఉండగా 15 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 274 పోలింగ్ స్టేషన్‌లో 754 మంది గ్రాడ్యుయేట్ ఓట్లు ఉండగా 584 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మండలంలో 77.34శాతం పోలింగ్ జరిగింది. నూతనంగా ఓటు హక్కు వచ్చిన గ్రాడ్యుయేట్స్ ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సాగునీటి కాలువను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి సాగునీరు సరఫరా చేసే కెనాల్‌ను కాంగ్రెస్ నాయకులు గురువారం సందర్శించి పరిశీలించారు. కొంత మంది భూ యాజమానులు అభ్యంతరాలు తెలపగా, మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సమస్యను పరిశీలించాలని మంత్రి అధికారులను ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు అక్కడ సందర్శించి, సమస్యను ముందుగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, సీనియర్ నాయకులు తూటి రఫీ, ముత్తారం గ్రామ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, మండల యూత్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ తదితరులున్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 71.2 శాతం ఓటింగ్ నమోదు

పెగడపల్లి, ప్రభాతవార్త

మండలంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో 71.2 శాతం ఓటింగ్ నమోదయిందని తహసిల్దార్ రవీందర్ తెలిపా రు. పట్టభద్రుల ఎమ్మెల్సీ




ఓటర్లు మొత్తం 1602 ఉండగా 1142 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఇందులో 686 మంది పురుషులు, 456 మంది స్త్రీలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల 91.6 ఓటింగ్ శాతం నమోదయింది. మొత్తం ఓటర్లు 36 మంది ఉండగా 33 మంది టీచర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ ప్రారంభమైన ఉదయం 8 గంటల నుంచి పట్టభద్రులు ఉత్సాహంతో క్యూ లైన్ లో ఉండి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు.

**పట్టభద్రులు 69.80 శాతం. ఉపాధ్యాయులు 96.20 శాతం.**

ధర్మపురి ప్రభాతవా

ధ్తర్మపురి మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన పట్టభద్రుల, ఉపాధ్యాయుల




ఎమ్మెల్సీ ఎన్నిక కోసం ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో 1900 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి ఉండగా 1765 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం 135 మంది ఓటర్లు ఉండగా 130 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8 గం.కు పోలింగ్ ప్రారంభం కాగా సాయంత్రం 4 గం. వరకు ముగియగా, స్థానిక తహసిల్దార్ కృష్ణ చైతన్య పిఓలు , ఏపీఓల నుండి నమోదైన పోలింగ్ శాతాన్ని సేకరించి ఉన్నతాధికారులకు పంపించారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ అభ్యర్థి

గొల్లపల్లి ప్రభాతవార్త :



పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి రాజ సుమన్ రావు గొల్లపల్లి మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాల పట్ట బద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గొల్లపల్లి మండలానికి చెందిన డాక్టర్ సుంకిసాని రాజసుమన్ రావు వారి సతీమణితో కలిసి మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. గెలుపు పై దీమా వ్యక్తం చేశారు

## విద్యార్థినిలకు చట్టాల పైన అవగహన సదస్సు

గొల్లపల్లి ప్రభాతవార్త

:నేటి సమాజంలో విద్యార్థినిలు, యువతులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని డిఎల్ఎస్ ఏ సీనియర్ సివిల్ జడ్జ్ కే ప్రసాద్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని పెగడపల్లి ఎం జె పి పాఠశాలలో బాలికలకు సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం చట్టాల పైన అవగహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డి ఎల్



ఎస్ ఏ సీనియర్ సివిల్ జడ్జి కే ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు చట్టాల పైన అవగహన ఎంత వరకు ఉందని తెలుసుకోని పిల్లల హక్కులు, చట్టాల గురించి వివరించారు. అలాగే ఆడపిల్లల పట్ల సమాజంలో ఎదురకొంటున్న సమస్యల గురించి తెలిపారు. అనంతరం చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ పోలవేణి భూమేష్ మాట్లాడుతూ ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండిన తరువాతే పెళ్లి చేసుకొవాలని బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థినిలు ఎగ్జామ్స్ బాగా రాయాలని పరీక్షలు అంటే భయపడాల్సిన అవసరం లేదని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివాలాన్నారు. ఈ కార్యక్రమం లో ఎం జె పి గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుస్మిత మరియు ఉపాధ్యాయినిలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చి"వరి"కి అందని సాగు నీరుపచ్చని పైరు పశువుల కు మేత,

ఎండపల్లి, ప్రభాతవార్త,

మండలంలో పలు గ్రామాలకు చివరి పంట పొలాలకు సాగునీరు అందక , ఆ పచ్చని పైరుని పశువులకు మేతగా వాడుతున్న రైతన్న కష్టాన్ని చూసి పలువురు చలించి పోతున్నారు కాల్వల ద్వారా సాగు నీరు రాకపోవడంతో మండల పరిధిలో వరి పంటకు సాగు నీరు అందక పొలాలు నెర్రెలు వారుతున్నాయి ,పలు గ్రామాల పరిధిలో ,వరి పంటలకు సరిపడా నీరు అందకపోవడంతో ఆయా ప్రాంతాల్లో పంట ఎండుముఖం పడుతున్నది. కొన్ని గ్రామాలకు ఇటీవల , డి 83/ఏ కాలువ ద్వారా సాగు నీరు అందడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. కాని చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందక పోవడంతో రైతులకు సాగునీరు కోసం తిప్పలు తప్పడం లేదు. రంగ దామిని పల్లి చెరువు నిండితేనే నీళ్ళు, దీంతో పంట చేతికి వచ్చే సమయానికి నీళ్లు లేకపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టించి పనిచేసే రై తులు ఏటా ఏదో ఒకరూపంలో పంటలను నష్టపోతూనే ఉన్నారు. ఉంటే అతివృష్టి, లేదా అనావృష్టి ఈ రెండింటికీ మధ్య రైతులు నలిగిపోతున్నారు. వ్యవసాయాన్నే నమ్ముకొని జీవనం సాగించే రైతులకు పంట మంచి గా పండితే ఆనందం.. లేదంటే అప్పులు తప్పా మిగిలేదేమీ ఉండదు. వ్యవసాయం అంటేనే నీటి ఆధారం గా పంటలు సాగు చేయడం దానికి నీరే ఆధారం. సకాలంలో , కెనాల్ ద్వారా నీరు రాక పోవడంతో సాగుచేసిన వరి తదితర పంటలు ఎండుతున్నాయి. వేల రూపాయల పెట్టుబడి పెట్టి పంటలను సాగుచేస్తే అవి మధ్యలోనే ఎండిపోతున్నాయి. కండ్లముందే పంటలు ఎండిపోతున్నా కాపాడుకోలేని పరిస్థితిలో రైతులు ఉన్నారు. పొట్టదశలో ఉన్న పంటలను కాపాడుకోలేక రైతులు పశువులను మేతకు వదిలేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు, స్పందించి చివరి ఆయకట్టు వరకు సాగు నీరు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు రైతు, ఎండపల్లి వరిపంట వేస్తే కలుపుతీశాక నీళ్లు సరిపోకపోవడంతో ఎండిపోతున్నది. వేల రూపాయల పెట్టుబడి పెట్టి వరి నాటితే కెనాల్ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీళ్ళు రాక ఎండిపోతుంది. ఏమిచేయలేని పరిస్థితిలో ఎండిపోతున్న వరిపైరులో రోజూ ఎద్దులను మేపుతున్నా, డి 83/ఏ ,డి ఈ రమేష్ , శుక్రవారం లోగా చివరి ఆయకట్టు వరకు కెనాల్ నీరు అందేలా రైతులతో మాట్లాడి చివరి ఆయకట్టు వరకు రైతులకు పంటలకు నీరు అందించడానికి ప్రయత్నం చేస్తున్నాం,



# ధర్మపురి వార్త

## పోగొట్టుకున్న భక్తుడి సెల్ ఫోన్ తిరిగి అప్పగింత.

ధర్మపురి ప్రభాతవార్త.

దైవ దర్శనం కోసం వచ్చిన ఓ భక్తుడు తన సెల్ ఫోన్ ను దేవాలయం ఆవరణలో పెట్టి వెళ్లిపోగా, మరో భక్తుడికి దొరకడంతో తిరిగి అతడికి అప్పగించారు. నిర్మల్ కు చెందిన శ్రీకాంత్ సంజీవ్ అనే భక్తుడు గురువారం



దైవ దర్శనం కోసం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి వచ్చాడు. దర్శనం అనంతరం దేవాలయం ఆవరణలో సెల్ ఫోన్ పెట్టి మర్చిపోయాడు. స్వామి వారి దర్శనం కోసం వచ్చిన నిజామాబాద్ జిల్లాకు చెందిన మారుతి అనే భక్తుడు సెల్ ఫోన్ ను గమనించి దేవస్థానం అధికారులకు అప్పగించాడు. దేవస్థానం సిబ్బంది మైక్ లో ఫోన్ గురించి అనౌన్స్ చేయగా శ్రీకాంతం సంజీవ్ ఆలయ కార్యాలయానికి రావడంతో దేవస్థానం ఈవో శ్రీనివాస్ విచారించి ఆయనకు అప్పగించారు. సెల్ ఫోన్ విలువ రూ. 20 వేలు విలువ ఉంటుందని తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి కరీంనగర్, మెదక్, అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నిక కోసం గొల్లపెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో



పట్టభద్రుల కోసం రెండు పోలింగ్ కేంద్రాలను, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కోసం ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గొల్లపల్లి మండలంలో 1437 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి ఉండగా 969 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు పురుషులు 629 మంది, 340 స్త్రీలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి 12 మంది ఓటు హక్కు కలిగి ఉండగా 100 ఓటు హక్కును వినియోగించుకున్నారు మధ్యాహ్నం పూట ఓటు హక్కు వినియోగించుకోవడానికి అధిక సంఖ్యలో రావడంతో త్రాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, బిజెపి నాయకులు కన్నం అంజయ్య పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పట్టభద్రుల స్వతంత్ర అభ్యర్థి రాజసుమన్ రావు ఓటర్లను ఓటు అభ్యర్థించారు. తాహసిల్దార్ వరందన్ పోలింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించారు. పోలీంగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై చిర్ర సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

బుగ్గారం ప్రభాతవార్త ఫిబ్రవరి 27

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలో ఒకటి ఎన్నికల పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయగా మొత్తం 481 గ్రాడ్యుయేట్ ఓటర్లకు గాను 348 మంది ఓటును వినియోగించుకున్నారు. మొత్తం టీచర్స్ 13 ఓటర్లకు గాను 13 మంది ఓటును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ప్రశాంతమైన వాతావరణంలో 72 శాతం ఎమ్మెల్సీ ఓటు నమోదు అయ్యాయి ఈ పోలింగ్ లో గంగాపూర్ మాజీ సర్పంచ్ సర్నేని సుజాత మల్లేశం దంపతులు ఓటును వినియోగించుకున్నారు.

# విద్యుత్తేతర పరిశ్రమల మనగడకు సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

### సింగరేణి భవన్‌లో సిఅండ్ఎండి ఎన్.బలరాంకి విజ్ఞప్తి చేసిన విద్యుత్తేతర బొగ్గు వినియోగదారులు

### వినియోగదారుల ప్రయోజనాలకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు: సిఅండ్ఎండి ఎన్.బలరాం



**గోదావరిఖని, ప్రభాతవార్త:**

నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో బొగ్గు ఆధారిత విద్యుత్తేతర పరిశ్రమలు సిమెంట్, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పలు పరిశ్రమలు మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాంకు విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని తెలిపారు. తొలిసారిగా అన్ని ఏరియాల జిఎంలు, క్వాలిటీ జిఎంలు, క్వాలిటీ ఇన్‌ఛార్జిలతో కలిసి సింగరేణి భవన్‌లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సిఅండ్ఎండి ఎన్.బలరామ్ తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ... సింగరేణితో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా, విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సిఅండ్ఎండి ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్‌ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వి సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్‌డిఎం సుభానీ, జిఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జిఎం(సిపిపి) మనోహర్, ఓఎస్‌డి (మార్కెటింగ్) ఎన్‌వి.రాజశేఖరరావు, డిజిఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మెనేజర్ మహేందర్ రెడ్డి, అదేవిధంగా నవభారత్, ఐటిసి, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబోరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలించిన కలెక్టర్

### జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లాలోని ఆయా పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణం కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 374,375,376 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 371,372,373 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 187 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, కోనరావుపేట మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 363,364 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాన్ని, 183 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, వీర్నపల్లి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 385 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాన్ని, 192 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, గంభీరావుపేట మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 379,380 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 189 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 386,387 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 193 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, ముస్తాబాద్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 381,382 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 190 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు.

# హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో ఉదయం కొంతమేరకు మందకొడిగా ప్రారంభమైనప్పటికి మధ్యాహ్నానికల్లా పుంజుకుంది. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, హుజురాబాద్ ఆర్డీవో రమేష్‌బాబు, ఎసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ ఐదు మండలాల పరిధిలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసారు. ఉదయం 8గంటలకు మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ సరళి గంటగంటకు పెరుగుతూ పోయింది. నియోజకవర్గంలో మాజీ మంత్రి ఒడితల (కెప్టెన్) లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్‌బాబు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు గంగాడి

కృష్ణారెడ్డిలతో పాటు పలు రాజకీయ పార్టీల నేతలు ఆయా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. హుజురాబాద్ జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో పట్టభద్రుల కోసం 5పోలింగ్ కేంద్రాలు, టీచర్స్ కోసం ఒక పోలింగ్ కేంద్రం అధికారులు ఏర్పాటు చేసారు. నాలుగు గంటల సమయం ముగిసే వరకు ఓటర్లు అప్పటికే వచ్చి వరుస క్రమంలో నిలిచుండిపోవడం 5.45 నిమిషాల వరకు పోలింగ్ కొనసాగింది. పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలలో 4795మందికి గాను 3312మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయుల పోలింగ్ బూత్‌లో 278మందికి గాను.. 263మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో హుజురాబాద్ పట్టభద్రుల పోలింగ్ శాతం 69.07 కాగా, ఉపాధ్యాయుల



పోలింగ్ శాతం 94.60 శాతం పోలైనట్లు అధికారులు వెల్లడించారు. జమ్మికుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల కోసం మూడు పోలింగ్ బూత్‌లు, టీచర్స్ కోస ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేసారు. పోలింగ్ సమయం ముగిసే సరికి పట్టభద్రుల ఎమ్మెల్సీకి 3177 మందికి గాను 2082ఓట్లు పోల్‌కాగా, ఉపాద్యాయ ఎమ్మెల్సీ 206 ఓట్లకు గాను 191 ఓట్లు పోల్ అయ్యాయి. పట్టభద్రుల పోలింగ్ 65.53 కాగా, టీచర్స్ పోలింగ్ 92.75 శాతం పోలైనట్లు అధికారులు వెల్లడించారు. కమలాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం 8గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, విద్యుత్ అంతరాయం వల్ల కొంత సమయం వృదాగా పోయింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లు 2188 ఓటర్లకు గాను, 1607 ఓట్లు పోలైనాయి. టీచర్స్ ఎమ్మెల్సీ 80ఓట్లకు గాను 78ఓట్లు పోలైనాయి. ఇల్లందకుంట మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పట్టభద్రుల ఓట్లు 1182కు గాను 825 ఓట్లు పోలుకాగా, ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఓట్లు 41 ఓట్లకు గాను 40 ఓట్లు పోలైనట్లు అధికారులు వెల్లడించారు. వీణవంక మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు 2188కు గాను, 1430ఓట్లు పోలుకాగా, టీచర్స్ ఎమ్మెల్సీ 42ఓట్లకు గాను, 39ఓట్లు పోల్ అయినట్లు అధికారులు వెల్లడించారు. పట్టభద్రుల పోలింగ్ 65.35 శాతం పోల్ కాగా, టీచర్స్ 92.85 పోల్ అయినట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా హుజురాబాద్ సిహెచ్ శ్రీనివాస్‌జీ, జమ్మికుంట సిఐలు వరంగంటి రవి, కిషోర్, హుజురాబాద్ సిఐలు జి తిరుమల్‌గౌడ్, పులి వెంకట్‌గౌడ్‌లు ఆయా మండలాల పరిధిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ సరళిని పరిశీలించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ 71శాతం, టీచర్స్ ఎమ్మెల్సీ 93 శాతం ఓటింగ్ నమోదు ... పటిష్టంగా పోలీసుల బందోబస్తు

**కోరుట్ల, ప్రభాతవార్త**



కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు కోరుట్ల పట్టణంలో ప్రశాంతంగా ముగిసాయి. కోరుట్ల పట్టణం తోపాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఓటర్లకు గాను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ కోసము పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాలుగు సెంటర్లు, టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కోసం ఒక కేంద్రాన్ని కేటాయించడం జరిగింది. ఈ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రులు 3806 ఓట్ల గాను 2656 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 71!! ఓటింగ్ నమోదు అయ్యింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 332 మంది ఉండగా 303 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 93!! ఓటింగ్ సరళి నమోదయింది. ఈ ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా ఉత్సాహంగా పట్టభద్రులు, టీచర్స్ బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోరుట్ల సీఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల అవతల కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారాలు చేపట్టారు. ఈ పోలింగ్ కేంద్రాలను కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు పరిశీలించారు.





